జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020

# ఉదయం న్యూస్

ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :04 సంచిక :92 పేజీలు 8 వెల : 5 బుధవారం 17 డిసెంబర్ 2025

విలేకరులు కావలెను
తెలుగు పత్రికా రంగంలో
మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ఉదయం తెలుగు దినపత్రికకు మరియు UM TV కేబుల్ Tv చానల్ కు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ ల నందు పనిచేయుటకు జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు నియోకవర్గాల వారిగా ఆర్.సి.ఇన్‌చార్జిలు మండలాల వారిగా విలేకరులు కావలెను
జాతీయ దినపత్రిక ఉదయం న్యూస్
UM TV
Contact : 94401 40418, 63038 17489



## నేడు మూడో విడత పంచాయితీ సమరం

**పోలింగ్‌కు అన్ని ఏర్పాట్లు పూర్తి**

**ఉదయం 7 నుంచి 1 గంటవరకు పోలింగ్**

**మధ్యాహ్నం కౌంటింగ్..వెంటనే ఫలితాల ప్రకటన**

**నేటితో పూర్తి కానున్న పంచాయితీ ఎన్నికల వ్యవహారం**

హైదరాబాద్: తెలంగాణలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలకు సర్వం సిద్ధమైంది. బుధవారం 182 మండలాల్లోని 3,752 గ్రామ పంచాయతీల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. మూడో విడతలో మొత్తం 4,159 సర్పంచి స్థానాలకు నోటిఫికేషన్ విడుదలైంది. ఇందులో 394 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. 3,752 సర్పంచి స్థానాలకు 12,652 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. మొత్తం 36,425 వార్డులకుగాను 7,908 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. 28,410 వార్డులకు 75,725 మంది అభ్యర్థులు బరిలోకి దిగారు. 11 సర్పంచి స్థానాలకు నామినేషన్లు దాఖలు కాలేదు. రెండు గ్రామ పంచాయతీల్లో ఎన్నికలు నిలిపివేశారు. ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుంది. మధ్యాహ్నం 1 గంటవరకు పోలింగ్ నిర్వహించి అనంతరం 2 నుంచి కౌంటింగ్ ప్రారంభిస్తారు. ఈ మేరకు ఎన్నికల అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. పోలింగ్ జరిగే గ్రామాల్లో నిషేధాజ్ఞలు అమల్లో ఉంటాయి. ర్యాలీలకు అనుమతి లేదు. ఈ ఎన్నికతో ఇక పంచాయితీ ఎన్నికల తంతు పూర్తవుతుంది. మొత్తం గ్రామాల్లో కొత్త సర్పంచ్‌ల పాలన సాగనుంది.



# ధ్వజస్తంభాల కోసం దివ్యవృక్షాల వనం

**పలమనేరులో వంద ఎకరాల్లో పెంపకం**

**టీటీడీలోని 31 విద్యాసంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు**

**పద్మావతి చిన్న పిల్లల ఆస్పత్రి నిర్మాణానికి అదనంగా రూ.48 కోట్లు**

**ముంబాయిలోని బాంద్రాలో రూ.14.4 కోట్లతో ఆలయ నిర్మాణం**

**అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్**

**జగిత్యాల జిల్లా కొండగట్టులో వసతిగృహాల నిర్మాణం**

**టిటిడి ధర్మకర్తల మండలి సమావేశంలో కీలక నిర్ణయాలు**

తిరుమల: దేశంలోనీ అన్ని ఆలయాలకు టీటీడీ నుంచి ధ్వజస్థంభాలు ఇవ్వడానికి 100 ఎకరాల్లో ఉద్యానవణం ఏర్పాటు చేయాలని టీటీడీ పాలక మండలి సమావేశంలో నిర్ణయించారు. టిటిడి ఆలయాలకు ధ్వజస్తంభం, రథాలు తయారు చేసేందుకు పలమనేరులో 100 ఎకరాలలో దివ్య వృక్షాలు పెంచేందుకు నిర్ణయం తీసుకున్నారు. టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు అధ్యక్షతన మంగళవారం తిరుమల అన్నమయ్య భవనంలో ధర్మకర్తల మండలి సమావేశం జరిగింది. ఇందులో ముఖ్య నిర్ణయాలు ఇలా ఉన్నాయి. సమావేశం అనంతరం పాలకమండలి సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను చైర్మన్ బీఆర్ నాయుడు మీడియా సమావేశంలో వివరించారు. పద్మావతి చిన్న పిల్లల ఆస్పత్రి నిర్మాణానికి అదనంగా రూ.48 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. టీటీడీలోని 31 విద్యా సంస్థల్లో డిజిటల్ క్లాస్ రూమ్‌లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ముంబాయిలోని బాంద్రాలో రూ.14.4 కోట్లతో ఆలయ నిర్మాణం చేపడతామని.. అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ టౌన్ షిప్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. టౌన్ షిప్‌లో వసతి సదుపాయంతో పాటు అన్నప్రసాద సముదాయం, ఇతర వసతులు భక్తులకు కల్పిస్తామని అన్నారు. కాటేజ్ డోనార్ స్కీంలో మార్పులకు ఆమోదం తెలిపామన్నారు. పద్మావతి కాలేజీలో అదనంగా 270 సీట్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్నామని.. . టీటీడీలోని నాలుగు కేటగిరిలలోని 60 పోస్టులను త్వరలోనే భర్తీ చేయనున్నట్లు ప్రకటించారు. తిరుపతిలోని పలు రోడ్ల అభివృద్ధికి నిధులు కేటాయించినట్లు తెలిపారు. శ్రీవారి పోటులో 18 సూపర్‌వైజ్ పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. తిరుమలలోని వీధులకు పేర్లు పెట్టేందుకు కమిటీ నియామకం జరిగిందన్నారు. టీటీడీలోని కాలేజ్‌లలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తామన్నారు. టీటీడీ అనుబంధ ఆలయాల్లోని 62 మంది పరిచారక, అర్చకులు జీతాలు పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అదనంగా ఓ సన్నిధి గొల్ల నియమానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామన్నారు. కాలిబాటలో అనుభవమున్న 18 మంది అధికారుల నియామకానికి ఆమోదం తెలిపినట్లు టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు పేర్కొన్నారు. తిరుపతి జిల్లా తలకోనలోని శ్రీ సిద్దేశ్వర స్వామివారి ఆలయ పునః నిర్మాణ పనులలో భాగంగా రెండవ దశలో రూ.14.10 కోట్లు మంజూరుకు నిర్ణయించారు. తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా డిగ్రీ కళాశాలలో ప్రస్తుతం ఉన్న 2100 హాస్టల్ సీట్లకు అదనంగా మరో 270 హాస్టల్ సీట్లు పెంచాలని నిర్ణయించారు. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో నాలుగు కేటగిరిలలో ఖాళీగా ఉన్న 60 పోస్టులకు ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా త్వరలో భర్తీ చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. తిరుపతిలో టీటీడీ నిర్వహిస్తున్న రోడ్ల నిర్వహణ, మరమ్మతులు, వీధి దీపాల నిర్వహణ కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. తిరుమలలోని రహదారులు, ప్రధాన కూడళ్ళ పేర్లను వైష్ణవ పురాణాలు, ఆళ్వార్లు, అన్నమాచార్య సంకీర్తనలలోని శ్రీవారి నామాలు, తదితర పేర్లతో మార్చేందుకు కమిటీ ఏర్పాటు చేశాం. ఈ కమిటీలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం దూర విద్యా కేంద్రం డైరెక్టర్ డా. చక్రవర్తి రంగనాథన్, అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా.మేడసాని మోహన్, పురాణ ఇతిహాస ప్రాజెక్టు ప్రత్యేక అధికారి డా.డి.ప్రభాకర్ కృష్ణమూర్తిలతో కమిటీ ఏర్పాటు చేశాం.

## కానిస్టేబుల్ అభ్యర్థులకు నియామక పత్రాలు



**ఉద్యోగాలు పొందిన వారికి సిఎం, డిప్యూటి సిఎం అభినందనలు**

అమరావతి: ఏపీలో పోలీస్ కానిస్టేబుల్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి వంగలపూడి అనితలు నియామక పత్రాలు అందచేశారు. అలాగే వారిని అభినందిస్తూ ప్రశంసల వర్షం కురిపించారు. పాడేరుకు చెందిన గిరిజన యువకుడు బాబురావును సీఎం చంద్రబాబు అభినందించారు. అతడు మరింత ఉన్నత స్థానాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు. అఖిల భారత సర్వీసు సాధించి జిల్లాకు ఎస్పీ కావాలన్నారు. అనంతరం బాబురావు మాట్లాడుతూ.. తన ఊరికి రహదారి వేయాలని సీఎం చంద్రబాబును కోరారు. ఆ బాధ్యత డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తీసుకుంటారని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. బలభద్రపురం గ్రామానికి చెందిన మణికంఠ సైతం ఉన్నత స్థానానికి వెళ్లాలన్నారు. మణికంఠ బీఎస్సీ కెమిస్ట్రీ చదవి కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారని సీఎం చంద్రబాబు వివరించారు. చిన్నతనం నుంచి ప్రభుత్వ ఉద్యోగం చేయాలని గుంటూరు అర్బన్ ప్రాంతానికి చెందిన కాశింశెట్టి అఖిల్ గోపీచంద్‌కు ఉండేదన్నారు. బిఎస్సీ కంప్యూటర్స్ చేసిన అఖిల్.. ఆ దిశగా కష్టపడి చదవి ఈ ఉద్యోగం సాధించారని చెప్పారు. మీ ముఖాల్లో ఆనందం చూడాలని తాము కూటమిగా ఏర్పడి కష్టపడి పనిచేస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. కార్యక్రమానికి హాజరై నియామక పత్రం పొందిన మహిళా కానిస్టేబుల్ కొమ్ము శిరీష్ మాట్లాడుతూ.. అన్నమయ్య జిల్లా మారుమూల గ్రామం నుండి తాను వచ్చానన్నారు. తన తండ్రిని ఆడపిల్లలను చదివించ వద్దంటూ అందరూ చెప్పేవారన్నారు. తనకు ఆడబిడ్డలు అయినా.. మగబిడ్డలయినా ఒకరే వారికి తన తండ్రి చెప్పేవారని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. తన సోదరి బిహార్ రాజధాని పాట్నాలోని ఎన్ఐటీలో సివిల్ ఇంజినీరింగ్ చదువుతోందని ఈ సందర్భంగా కొమ్ము శిరీష వెల్లడించారు. తనను ఎమ్మెస్సీ కెమిస్ట్రీ చదివించారని ఈ సందర్భంగా శిరీష తెలిపింది. శిరీష వ్యాఖ్యలపై సీఎం చంద్రబాబు స్పందించారు. మామూలు కుటుంబంలో జన్మించిన వారిని అసాధారణ పట్టుదలతో ఆ తల్లిదండ్రులు చదివించారని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారికి సీఎం చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు.

## జగన్‌కు న్యాయస్థానాలంటే లెక్క లేదు



అమరావతి: జగన్‌కు చట్టాలన్నా ,న్యాయస్థానాలన్నా గౌరవం లేదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం.. న్యాయస్థానాల పట్ల జగన్ వ్యవహార శైలిని తప్పుపట్టారు. 'జగన్ తన అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు గైర్హాజరవుతాడు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తున్నా అభ్యంతరం వ్యక్తం చేస్తాడు. న్యాయస్థానాలంటే జగన్‌కు ఏమాత్రం లెక్కలేదని అంటూ విమర్శలు గుప్పించారు సీఎం. పరకామణి చోరీ కేసును సాధారణ కేసుగా చూడటాన్ని హైకోర్టు కూడా తప్పు పట్టిందని గుర్తు చేశారు. భక్తులు కానుకగా సమర్పించిన సొమ్ము చోరీ కావటం సెంటిమెంట్‌తో ముడిపడిన అంశం అని.. పరకామణి లెక్కింపులో కూడా ఏఐ వాడాలని న్యాయస్థానాలు చెప్పటం శుభ పరిణామం అన్నారు.

# కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి



గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు


**పారిశుధ్యం, విద్య, వైద్య సేవలపై దృష్టి సారించాలి**

**రాజకీయాలకు అతీతంగా ముందుకు నడవాలి**

**సర్పంచ్‌లకు సన్మాన సభలో డిప్యూటి సిఎం భట్టి**



2లో..



2లో..

**ఇంటర్ పరీక్షల్లో స్వల్ప మార్పు**
**మార్చి 3 నాటి పరీక్ష 4కు వాయిదా**

**గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయితీ ఎన్నికలు**

42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం

పంచాయితీరాజ్ శాఖ మంత్రి సీతక్క వెల్లడి



2లో..

## మోడీతో భేటీ అంశాలు బయటకు ఎలా వచ్చాయి?

**ఎవరు లీకు చేసి ఉంటారో తెలుసుకోవాలి**

**కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆరా**

న్యూఢిల్లీ: తెలంగాణలో బిజెపి నేతలు క్షేత్రస్థాయిలో సరిగా పనిచేయడం లేదని, పార్టీ బలోపేతంపై దృష్టి సారించడం లేదని ఇటీవల ప్రధాని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్రమోదీతో ఇటీవల తెలంగాణ బీజేపీ నేతలు సమావేశం అయిన విషయం తెలిసిందే. ఈ సమావేశం లో నేతలకు పలు కీలక అంశాలపై ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. అయితే ఈ భేటీలో ప్రస్తావించిన విషయాలు బయటకు వచ్చాయి. ఈ విషయంపై ఢిల్లీలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి స్పందించారు.



ప్రధానమంత్రి నరేంద్రమోదీతో తెలంగాణ బీజేపీ ఎంపీల సమావేశంపై వచ్చిన లీకులపై కిషన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మోదీతో చర్చించిన విషయాలు బయటకు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. ఎవరో కావాలనే ఈ విషయాలను లీకు చేశారని ÷ర్ అయ్యారు. ఈ సమావేశంలో ప్రస్తావించిన అంశాలను బయటకు చెప్పొద్దని మోదీ చెప్పారని గుర్తుచేశారు కిషన్‌రెడ్డి. కానీ మీటింగ్‌లో జరిగిన విషయాలను బయటకు ఎవరు ఎందుకు చెప్పారని మండిపడ్డారు.

ఉదయం
ఎడిటర్: సి. శేఖర్ యం

# పోలీసులకు చిక్కిన 17మంది మావోలు

**పట్టుబడ్డ వారిలో కీలక నేత చొక్కారావు?**

ఆదిలాబాద్: మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. ఇప్పటికే అనేక మంది మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌లో మృతిచెందగా.. భారీ సంఖ్యలో మావోలు లొంగిపోయారు. ఇప్పుడు తాజాగా మావోయిస్టు కీలక నేత పోలీసులకు చిక్కినట్లు తెలుస్తోంది. మావోయిస్టు అధినేత చొక్కరావును పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. మంగళవారం ఆదిలాబాద్ జిల్లాలోని సిర్పూర్ (యూ )లో 15 మంది మావోయిస్టులు పోలీసులకు చిక్కారు. పట్టుబడ్డ వారిలో 9 మంది మహిళలు ఉండగా 7 పురుషులు ఉన్నట్టు సమాచారం. అలాగే వారిలో మావో అగ్రనేత బడే చొక్కారావు అలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం వారందనీ హైదరాబాద్ డీజీపీ కార్యాలయానికి తరలిస్తున్నారు. మావోయిస్టులు పట్టుబడటంపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.ం

# గాంధీ అన్నా..పేదలన్నా మోడీకి నచ్చదు



న్యూఢిల్లీ:మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని రద్దు చేస్తూ దాని స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకురావడానికి బిల్లు ప్రవేశపెట్టడాన్ని విపక్ష కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించారు. మహాత్మా గాంధీ ఆదర్శాలను అవమానించమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు తీసుకుంటోందని దుయ్యబట్టారు. ఉద్యోగాలు ఇవ్వకుండా యువత భవిష్యత్తును నాశనం చేసిన మోదీ ప్రభుత్వం..ఇప్పుడు గ్రామీణ ప్రజలకు కూడా ఉపాధి లేకుండా చేస్తోందని మండిపడ్డారు. ఈ ప్రజా వ్యతిరేక బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు ర్యాలీగా పార్లమెంటు వరకు వెళ్లి తమ నిరసనను తెలియజేస్తాయన్నారు. మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులపై ప్రధాని మోదీకి ముందు నుంచి తీవ్రమైన అయిష్టత ఉంది. గ్రామ స్వరాజ్యాన్ని తీసుకురావాలనే గాంధీ ఆలోచనకు ఎంజీ నరేగా ఓ సజీవ స్వరూపం. ఎన్నో ఏళ్లుగా ఇది లక్షలాది మంది గ్రామీణ ప్రజలకు జీవనాడిగా ఉంది. కొవిడ్ సమయంలో కూడా ఈ పథకం పేదలకు ఆర్థిక భద్రతను ఇచ్చింది. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఎంజీ నరేగా ప్రధాని మోదీని ఎప్పుడూ కలవరపెడుతూనే ఉంది. కాబట్టి దీనిని బలహీనపరిచేందుకు కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ప్రయత్నిస్తోంది. అందులో భాగంగానే దీనిని పూర్తిగా తుడిచిపెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నారని రాహుల్ సోషల్ మీడియాలో రాసుకొచ్చారు. ప్రస్తుతం ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్రం కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్న సమయంలో, కేంద్ర ప్రభుత్వంపై ప్రతిపక్ష ఎంపీ రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఇది మహాత్మాగాంధీ ఆదర్శాలకు అవమానమని అన్నారు. గ్రామీణ కుటుంబాలకు ప్రతీ ఏడాది 100 రోజుల వేతన ఉపాధికి చట్టపరమైన హామీని అందించే పథకాన్ని రద్దు చేయాలని మోడీ సర్కార్ యోచిస్తోందని మండిపడ్డారు. కేంద్రం కొత్తగా రోజ్‌గార్ మరియు అజీవిక మిషన్ బిల్లు, 2025ను తీసుకురావడంపై ప్రతిపక్షాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ప్రధాని మోడీకి రెండు విషయాలు నచ్చవని, మహాత్మా గాంధీ ఆలోచనలు, పేదల హక్కులు నచ్చవని ఎక్స్‌లో ఆరోపించారు. కేంద్రం తీసుకురాబోతున్న కొత్త బిల్లుకు వ్యతిరేకంగా ప్రతిపక్షాలు రోడ్ల నుంచి పార్లమెంట్ వరకు నిరసన తెలుపుతాయని ఆయన అన్నారు.



# నరేగా రద్దు..పార్లమెంటు ముందుకు కొత్త చట్టం

న్యూఢిల్లీ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టం ఎంజీ నరేగా రద్దుపై పార్లమెంటులో తీవ్ర గందరగోళం చెలరేగింది. నరేగా రద్దును నిరసితిస్తూ విపక్ష సభ్యులు స్పీకర్ పోడియం వద్దకు వచ్చి ఆందోళనకు దిగారు. ఇది గాంధీని అవమానించడమేనని అన్నారు. నరేగా

స్థానంలో కేంద్రం కొత్త చట్టాన్ని తీసుకొస్తున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించిన 'వికసిత్ భారత్ రోజ్‌గార్, ఆజీవికా హామీ మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రామ్ జీ) బిల్లు- 2025'ను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ మాట్లాడుతూ కేంద్రంపై విమర్శలు గుప్పించారు. ఇది ఎంజీ నరేగా చట్టాన్ని బలహీనపర్చడమేనని దుయ్యబట్టారు. ప్రభుత్వ పథకాల పేర్లను మార్చడం అనేది చాలా ఖర్చుతో కూడుకున్న పని. అయినా కేంద్రం మారుస్తూనే ఉంది. పథకాల పేర్లను మార్చడం అంటే మోదీ ప్రభుత్వానికి ఎందుకంత ఇష్టమో అర్థం కావట్లేదని అన్నారు. ఎంజీ నరేగా చట్టం పేద ప్రజలకు 100 రోజుల ఉపాధి హామీ కల్పిస్తోంది. ఈ కొత్త బిల్లుతో ప్రస్తుత చట్టాన్ని బలహీనపర్చే ప్రయత్నం చేస్తున్నారు. ఈ బిల్లులో ఒకటో, రెండో కొత్త విషయాలు చేర్చారు. పని దినాలను పెంచారు. అంతేగానీ.. వేతనాన్ని పెంచారా అని ప్రియాంక ప్రశ్నించారు. గతంలో గ్రామ పంచాయతీలు ఈ పథకం కింద పని చేయించేవి. ఇప్పుడు కొత్త బిల్లుతో పంచాయతీలకు ఆ హక్కును దూరం చేస్తున్నారు. ఇక, ఈ బిల్లుతో ఉపాధి హామీ పథకంపై కేంద్రం నియంత్రణను పెంచి, నిధులను తగ్గించే ప్రయత్నం చేస్తున్నారు. ఎవరి ఇష్టానుసారం గానో బిల్లులను ఆమోదించుకుంటామంటే కుదరదు. ఈ బిల్లును తక్షణమే కేంద్రం ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక అన్నారు. ప్రియాంక మాట్లాడుతుండగా.. ట్రెజరీ బెంచ్‌లో కొందరు 'ఫ్యామిలీ' అంటూ వ్యాఖ్యలు చేశారు. దీనికి ఆమె స్పందిస్తూ.. మహాత్మా గాంధీ మా కుటుంబానికి చెందిన వ్యక్తి కాదు కానీ, మా కుటుంబసభ్యుడితో సమానం. గాంధీజీని యావత్ దేశం అలాగే భావిస్తోందని కౌంటర్ ఇచ్చారు. అనంతరం టీఎంసీ ఎంపీ సౌగతా రాయ్ మాట్లాడుతూ రాముడి పేరుతో కేంద్రం దోపిడీకి పాల్పడుతోందని దుయ్యబట్టారు. ఉద్దేశపూర్వకంగా గాంధీ పేరును తొలగించే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

అయితే, విపక్షాల ఆరోపణలను కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ తిప్పికొట్టారు. మహాత్మాగాంధీ అంటే తమకు ఎంతో గౌరవమని, ఆయన సిద్ధాంతాలను తమ ప్రభుత్వం పాటిస్తోందని తెలిపారు. గ్రామీణ

ప్రాంతాల అభివృద్ధి కోసం గత ప్రభుత్వాల కంటే మోదీ సర్కారు ఎంతో కృషి చేసిందని తెలిపారు. పేదల సంక్షేమం, ఉపాధి పెంపు కోసమే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ బిల్లుపై లోక్‌సభలో గందరగోళ వాతావరణం నెలకొంది. కేంద్రం తీరును నిరసిస్తూ విపక్షాలు వెల్‌లోకి దూసుకెళ్లి ఆందోళన చేపట్టాయి. అనంతరం గాంధీజీ ప్లకార్డులు ప్రదర్శిస్తూ సభ నుంచి వాకౌట్ చేశాయి. అంతకుముందు కాంగ్రెస్ ఎంపీ శశి థరూర్ కూడా ఈ బిల్లును వ్యతిరేకించారు. ఈ పథకానికి గాంధీ పేరును తొలగించడం అనైతికమని అన్నారు. అంతేగాక, రాముడి పేరును అపవిత్రం చేయొద్దంటూ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

సోమవారం కూడా థరూర్ ఈ పేరు మార్పుపై ఎక్స్ వేదికగా స్పందించారు. ఎంజీనరేగా

పేరు మార్చి.. కేంద్రం కొత్తగా జీ రామ్ జీ బిల్లు తీసుకురావడంపై జరుగుతున్న వివాదం దురదృష్టకరం. గ్రామ స్వరాజ్ సిద్ధాంతాలు, రామరాజ్య ఆదర్శాలు ఎన్నటికీ ఒకదానితో ఒకటి పోటీపడేవి కాదు. గాంధీజీ దృక్పథానికి అవి రెండు మూల స్తంభాల్లాంటివి. ఇప్పుడు పథకానికి పేరు మార్చడం అంటే ఆయన ఆదర్శాలను విస్మరించినట్లే. ఆయన వారసత్వాన్ని అగౌరపర్చే ప్రయత్నం చేయొద్దని థరూర్ అన్నారు.

శశిథరూర్ గత కొంతకాలంగా కాంగ్రెస్ తో విభేదిస్తూ మోదీ ప్రభుత్వంపై బహిరంగంగానే ప్రశంసలు కురిపిస్తోన్న సంగతి తెలిసిందే. దీంతో సొంత పార్టీ నేతల ఆగ్రహానికి గురవుతున్నారు. ఈ క్రమంలోనే తాజాగా బిల్లు విషయంలో కాంగ్రెస్‌కు మద్దతుగా మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది.

# కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాం

**హైదరాబాద్:** గ్రామాల్లో కాంగ్రెస్ నేతలు దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు వ్యవహరిస్తున్న తీరు అత్యంత దారుణమని మండిపడ్డారు. ప్రజల ప్రాణాలు పోతుంటే పోలీసులు చేష్టలుడిగి చూడటం పద్ధతి కాదన్నారు. పోలీసులు నిందితులపై చర్యలు తీసుకోకపోతే తిరగబడాల్సి వస్తుందని హెచ్చరించారు. నిజామాబాద్ జిల్లా సోమార్‌పేట్‌లో కాంగ్రెస్ గూండాల దాడిలో తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్ యశోద దవాఖానలో చికిత్స పొందుతున్న బీఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బిట్ల బాలరాజు, అతని భార్య గంజి భారతిని కేటీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ధైర్యం చెప్పి, వైద్య ఖర్చులు పార్టీనే భరిస్తుందని.. అన్ని విధాలుగా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ గూండాలు ఇష్టమొచ్చి నట్టు దాడులకు తెగబడుతుంటే.. పోలీసులు నిశ్చేష్టులుగా వ్యవహరి స్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులపై చర్యలు తీసుకోకపోతే తాము కూడా తిరగబడాల్సి వస్తుందన్నారు. ఇక దాడికి ప్రతిదాడే సమాధానం అనుకుంటే, రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య తలెత్తుతుందని, అప్పుడు జరిగే పరిణామాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. రాష్ట్రంలో పోలీసులు వ్యవహరిస్తున్న అత్యంత దారుణంగా ఉందన్నారు. డీజీపీ స్థాయి నుంచి కిందిస్థాయి పోలీస్ అధికారుల వరకు అందరికీ గుర్తు చేస్తున్నా.. మీకు జీతాలు ఇస్తున్నది ప్రజల సొమ్ముతోనే. రేవంత్ ఇంట్లో సొమ్ముతోనే, కాంగ్రెస్ సొమ్ముతోనే కాదు.

# హైదరాబాద్‌కు ఐఐఎంను ఇవ్వండి



**న్యూఢిల్లీ:** హైదరాబాద్‌లో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ఐఐఎంను మంజూరు చేయాలని కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. టెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, ఏరో స్పేస్, డిఫెన్స్, లాజిస్టిక్స్, అడ్వాన్స్డ్ మాన్యుఫ్యాక్చరింగ్ రంగాల్లో ముందున్న హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని సీఎం తెలిపారు. కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో పార్లమెంట్‌లోని ఆయన ఛాంబర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంగళవారం భేటీ అయ్యారు. దేశంలో 19 రాష్ట్రాల్లో 1 కేంద్ర పాలిత ప్రాంతంలో కలిపి 21 ఐఐఎంలు ఉన్నాయని, తెలంగాణ రాష్ట్రంలోనూ ఐఐఎం ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన 200 ఎకరాల భూమిని యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ ప్రాంగణంలో గుర్తించామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. ఐఐఎం తరగతులు వెంటనే ప్రారంభించేందుకు ట్రాన్సిట్ క్యాంపస్ సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రి సీఎం వెల్లడించారు. ఐఐఎం ఏర్పాటుకు అవసరమైన అనుమతులు వెంటనే మంజూరు చేయడంతో పాటు అవసరమైన వసతులు కల్పనకు తాము సిద్ధంగా ఉన్నట్లు సీఎం తెలిపారు. దేశంలోని అన్ని ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు వీలుగా హైదరాబాద్‌కు ఎయిర్, రైల్, రోడ్ కనెక్టివిటీ ఉందని, అనుకూల వాతావరణం, భిన్న రంగాల ప్రముఖులను అందజేసిన చరిత్ర హైదరాబాద్‌కు ఉందని కేంద్ర మంత్రికి సీఎం తెలియజేశారు. హైదరాబాద్ లో ఐఐఎం ఏర్పాటు చేస్తే అది తెలంగాణ రాష్ట్రంలోని పేద, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన పిల్లల అవకాశాలను మెరుగుపర్చుతుందని సీఎం అన్నారు. తెలంగాణలో పెరిగిన జిల్లాల సంఖ్యకు అనుగుణంగా నూతనంగా 9 కేంద్రీయ విద్యాలయాలు, 16 జవహర్ నవోదయ విద్యాలయాలను మంజూరు చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. పెరుగుతున్న పట్టణీకరణ, గ్రామీణ ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు అవసరం ఉందని సీఎం అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, కామారెడ్డి, జోగులాంబ గద్వాల, నారాయణపేట, నాగర్‌కర్నూల్, సూర్యాపేట, వికారాబాద్, నిర్మల్ జిల్లాల్లో కేంద్రీయ విద్యాలయాలు, హనుమకొండ, జనగాం, జయశంకర్ భూపాలపల్లి, జోగులాంబ గద్వాల, మహబూబాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, మెదక్, ములుగు, నారాయణపేట, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, వనపర్తి, యాదాద్రి భువనగిరి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలో జవహర్ నవోదయ విద్యాలయాలు వెంటనే ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కేంద్రీయ విద్యాలయాలు, జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు అవసరమైన స్థలం, ఇతర వసతులు కల్పించడానికి తాము సిద్ధంగా ఉన్నామని సీఎం కేంద్ర మంత్రికి తెలిపారు. సమావేశంలో ఎంపీలు డాక్టర్ మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి, మందాడి అనిల్ కుమార్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి పాల్గొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన కొనసాగుతోంది. మంగళవారం కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, ధర్మేంద్ర ప్రధాన్‌తో ఆయన భేటీ అయ్యారు. తెలంగాణ విజన్ డాక్యుమెంట్‌ను నిర్మలా సీతారామన్‌కు సీఎం అందజేశారు. యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూళ్లకు పెట్టే ఖర్చును ఎఫ్ఆర్‌బీఎం పరిధి నుంచి తొలగించాలని రేవంత్ కోరారు. యంగ్ ఇండియా స్కూళ్ల ప్రాజెక్టు డీపీఆర్‌ను పంపాలని ముఖ్యమంత్రికి కేంద్ర మంత్రి సూచించారు. దాన్ని పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.

# ఎంజి నరేగా పేరు మార్చడం దారుణం

న్యూఢిల్లీ: మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం చారిత్రాత్మకమని భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అభివర్ణించారు. ఇలాంటి పథకానికి పేరు మార్చి వికసిత భారత్ - జీ రామ్ జీగా ప్రస్తుతం నామకరణం చేశారని మంగళవారం న్యూఢిల్లీలో ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ పేరు తొలగించడం ఆర్ఎస్ఎస్ - బీజేపీ ఆలోచనకు నిదర్శనమని పేర్కొన్నారు. ఈ పథకాన్ని బలపర్చకుండా నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్నారంటూ మోదీ ప్రభుత్వంపై కాంగ్రెస్ ఎంపీ నిప్పులు చెరిగారు. కేంద్ర - రాష్ట్ర నిధుల వాటా 40:60గా మార్చడంతో రాష్ట్రాలపై భారం పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రాల్లో నిధులు లేకపోతే పథకం అమలు కష్టమయ్యే పరిస్థితి ఉందన్నారు. 125 రోజులు అంటూనే ఉపాధి హామీని అస్పష్టంగా మార్చారంటూ కేంద్రంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పథకానికి దేవుడి పేరు పెట్టి ప్రజలను తప్పు దోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారంటూ కేంద్రం తీరును ఈ సందర్భంగా ఆయన ఎండగట్టారు. మహాత్మా గాంధీ పేరును చరిత్ర నుంచి తొలగించాలన్న ఉద్దేశంతోనే ఇలా చేశారని విమర్శించారు. పథకం పేరుతోపాటు అమలులో తీసుకు వచ్చిన మార్పులకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఆందోళనలకు కాంగ్రెస్ పార్టీ దిగుతుందని ఎంపీ చామల స్పష్టం చేశారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో 2005లో ఉపాధి హామీ పథకం ప్రారంభమైందని గుర్తు చేశారు. గ్రామీణ పేద ప్రజలకు 100 రోజుల గ్యారెంటీ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో అప్పటి కేంద్రం 100శాతం నిధులు కేటాయించిందని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి గుర్తు చేశారు. మరోవైపు నేషనల్ హెరాల్డ్ కేసులో పోలీస్, ఆర్థిక నేరాల విభాగం దాఖలు చేసిన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసిందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కేసులో ఎలాంటి ఆర్థిక లావాదేవీలు లేవని కోర్టు సైతం స్పష్టం చేసిందని తెలిపారు. రాహుల్, సోనియా గాంధీలపై కక్ష సాధింపు రాజకీయాలే లక్ష్యంగా ఈడీ కేసు నమోదు చేసిందని ఆరోపించారు. బలమైన ప్రాంతీయ నాయకత్వాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్ర సంస్థలను దుర్వినియోగం చేస్తోందంటూ బీజేపీపై ఎంపీ చామల ఆగ్రహం వ్యక్తం చేశారు.

# కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో దూకాలి



ఖమ్మం: కొత్తగా ఎన్నికైన సర్పంచులు గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సూచించారు. గ్రామాల్లో పారిశుధ్యం, విద్య, వైద్య సేవల మెరుగుదలపై సర్పంచులు ప్రధానంగా దృష్టి సారించాలన్నారు. రాజకీయాలకు అతీతంగా పనిచేస్తూ గ్రామాల అభివృద్ధికి కృషి చేయాల్సిన బాధ్యత సర్పంచులపై ఉందని భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. మధిర నియోజకవర్గంలో ఇటీవల ఎన్నికైన సర్పంచులను భట్టి విక్రమార్క ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రాన్ని 2047 నాటికి ప్రపంచంతో పోటీపడే స్థాయిలో నిర్మించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. గ్లోబల్ సమ్మిట్‌లో 2047 విజన్ డాక్యుమెంట్‌ను ప్రదర్శించినట్లు చెప్పారు. 2047 కల్లా రాష్ట్రంలో ఒక లక్ష 30 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా పనిచేస్తున్నామని వెల్లడించారు.తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో 5 లక్షల 70 వేల కోట్ల రూపాయల పెట్టుబడి ఒప్పందాలు కుదిరినట్లు భట్టి విక్రమార్క తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు పారిశ్రామికవేత్తలు పోటీ పడుతున్నారని పేర్కొన్నారు. మధిర నియోజకవర్గంలో మొత్తం 131 గ్రామపంచాయతీలకు గాను 90 గ్రామపంచాయతీలలో కాంగ్రెస్ మద్దతు ఉన్న అభ్యర్థులు గెలవడం చరిత్రలో ఒక మైలురాయిగా అభివర్ణించారు. ప్రజా సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రాష్ట్రంలో 93 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మహిళలకు 20 వేల కోట్ల రూపాయలతో వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, రైతులకు 9 వేల కోట్ల రూపాయలతో రైతు భరోసా అందజేస్తున్నామని చెప్పారు. 2047 నాటికి తెలంగాణను ప్రపంచంలో నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మరోసారి స్పష్టం చేశారు.

# ఇంటర్ పరీక్షలో స్వల్ప మార్పు



## మార్చి 3 నాటి పరీక్ష 4కు వాయిదా

హైదరాబాద్: తెలంగాణ ఇంటర్ పరీక్షల షెడ్యూల్‌లో స్వల్ప మార్పు చోటు చేసుకుంది. మార్చి 3న జరగాల్సిన ఇంటర్ సెకండియర్ మ్యాథ్స్ 2ఏ, బోటనీ, పొలిటికల్ సైన్స్ పరీక్షలను మరుసటి రోజు అంటే మార్చి 4న నిర్వహించనున్నట్లు తెలిపింది. మార్చి 3న హోలీ పండగ ఉండటంతో పరీక్షల తేదీలో మార్పు చేసినట్లు వెల్లడించింది. మిగతా పరీక్షలు యథాతథంగా నిర్వహించనున్నట్లు పేర్కొంది. ఇప్పటికే పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది.

# గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పంచాయితీ ఎన్నికలు

హైదరాబాద్: తెలంగాణలో రెండు విడతల్లో ఇప్పటివరకు 8,566 పంచాయతీల్లో ఎన్నికలు విజయవంతంగా పూర్తయ్యాయని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క తెలిపారు.బీసీ కులగణన ఆధారంగా 42 శాతం రిజర్వేషన్ లక్ష్యంతో కేంద్రంపై పోరాటం కొనసాగుతూనే ఉంది. గ్రామాలకు పూర్తి స్థాయి నిధులు అందాలనే ఉద్దేశంతో ఎన్నికలు నిర్వహించాం అని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సహచర మంత్రుల నాయకత్వంలో ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ గ్రామస్థాయిలో సత్తా చాటిందన్నారు. సమ్మక్క-సారలమ్మ జాతర, ఆదివాసీ సంస్కృతి, ఆత్మగౌరవంపై తప్పుడు వ్యాఖ్యలు చేసి, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను కాంగ్రెస్ పార్టీ సహించదు. రాళ్లు కాదు.. రాతి శిలలపై చెక్కిన చరిత్రే ఆదివాసీ అస్థిత్వానికి నిదర్శనం. ఇళ్ల విషయంలో భారత రాష్ట్ర సమితి నాయకులు కావాలని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పది ఇళ్లయినా ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఏడాదిన్నరలో కొన్ని వేల

ఇళ్లు ఇచ్చిందని అన్నారు. మహిళలకు చీరలు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, పేద పిల్లలకు గ్రూప్-1, గ్రూప్-2 ఉద్యోగాలు వస్తే కొందరికి కళ్లమంటగా మారింది. తాడ్వాయి ప్రాంతంలో ఆదివాసీ మహిళ గెలిస్తే భూములు లాగేసుకుంటారని ఉద్దేశపూర్వకంగా దుష్ప్రచారం చేయడం నీచమైన రాజకీయం. మా ఆదివాసీ దేవుళ్ల జోలికి వచ్చినా, మా అస్థిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినా ఊరుకునేది లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# వైసిపి కోటి సంతకాల సేకరణ బూటకం

విజయవాడ: వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ నాటకమంతా ఒక బూటకమని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి అభివర్ణించారు. మెడికల్ కాలేజీల నిర్మాణానికి.. ప్రవేటీకరణకు ఉన్న వ్యత్యాసాన్ని సైతం గుర్తించకుండా దుష్ప్రచారం చేస్తోందంటూ వైసీపీపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ పీపీపీ విధానం వల్ల కలిగి ప్రయోజనాలను ఆయన సోదాహరణగా వివరించారు. ఒక్కో మెడికల్ కాలేజీలో 250 యూజీ సీట్లు పెంచుకునే వెసులుబాటు ఉందని తన నివేదికలో పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టం చేసిందని గుర్తు చేశారు. రాష్ట్రంలోని వైద్య కళాశాలల వ్యవహారంలో పీపీపీ విధానంలో వెళ్లాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. ఆ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. అలాంటి వేళ పీపీపీ విధానంలో వైద్య కళాశాలల నిర్మాణంపై పార్లమెంట్ స్థాయి సంఘం పలు సిఫార్సులు చేసింది. దీనిపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం విజయవాడలో స్పందించారు. ఈ సిఫార్సులు వైసీపీకి చెంపపెట్టు అని ఆయన స్పష్టం చేశారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో.. ఎక్కువ మందికి వైద్య విద్య అందించాలంటే ఈ విధానం తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని కేంద్రం స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. మెడికల్ కాలేజీల నిర్మాణంపై హైకోర్టు సమర్థించినా ప్రతిపక్ష నేతల్లో మార్పు కనిపించక పోవడం దురదృష్టకరమని చెప్పారు. మెడికల్ కాలేజీల నిర్మాణంపై ఎక్కడైనా చర్చకు తమ కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని వైసీపీ నేతలకు మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సవాల్ విసిరారు. మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టడం ద్వారా వైద్య విద్య మెరుగుపడటంతోపాటు నిరుపేదలకు మెరుగైన వైద్యం సాయం అందించగలమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అదనంగా 220 సీట్లు రాష్ట్రంలో పెరగడంతో పాటు, 110 సీట్లు ప్రభుత్వ (కన్వీనర్) కోటాలో పెరగనున్నాయన్నారు. వైసీపీ పాలనలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణాలకు రూ. 8,400 కోట్లు ఖర్చు చేయాల్సి ఉండగా.. కేవలం రూ.1,451 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టి చేతులు దులుపుకున్నారని వివరించారు. 151 సీట్లతో ప్రజలు అధికారం కట్టబెడితే, 17 మెడికల్ కాలేజీలు నిర్మించలేని.. మీరు నేడు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు అంటూ వైసీపీ నేతల వైఖరిని ఆయన ఎండగట్టారు.

# అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి ఏబీఆర్ఎస్ఎం వినతి

**ఉదయం న్యూస్ తిరుపతి ప్రతినిధి/విజయవాడ**



విజయవాడలోని కెఎల్ విశ్వవిద్యాలయంలో అఖిల భారతీయ రాష్ట్రీయ శైక్షిక్ మహాసంఘ్ (ఏబీఆర్ఎస్ఎం) ప్రాంత అభ్యాస వర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర నలుమూలల నుండి విశ్వవిద్యాలయాలు, డిగ్రీ, ఇంజనీరింగ్ మరియు ఇంటర్మీడియట్ కళాశాలలకు చెందిన అధ్యాపకులు హాజరై ఉన్నత విద్యారంగంలో తాము ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ కె. మధుమూర్తికి సంఘం ప్రతినిధులు వినతిపత్రం సమర్పించారు.
విశ్వవిద్యాలయాలు, డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీమ్ (%జూూ%) కింద అధ్యాపకులకు పదోన్నతులు కల్పించేలా విశ్వవిద్యాలయాలను ఆదేశించాలని వారు కోరారు. అలాగే, వివిధ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న అకడమిక్ కన్సల్టెంట్లకు జీవో నెం. 110 అమలు చేసి వేతనాలు చెల్లించడంతో పాటు వారిని అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా గుర్తించాలని, ఇంజనీరింగ్ అడ్మిషన్ల కంటే ముందే డిగ్రీ అడ్మిషన్లు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. నూతన జాతీయ విద్యా విధానంలో భాగంగా రూపొందించే కొత్త పాఠ్యాంశాల రూపకల్పనలో అధ్యాపకులను భాగస్వామ్యం చేయాలని, ప్రతినెలా 1వ తేదీనే జీతాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కొత్తగా ఏర్పాటైన విశ్వవిద్యాలయాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న వైస్ ఛాన్సలర్ పోస్టులను భర్తీ చేయాలని వినతిపత్రంలో పేర్కొన్నారు.
ఈ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ మధుమూర్తి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏబీఆర్ఎస్ఎం జాతీయ సంయుక్త సంఘటనా కార్యదర్శి గుంత లక్ష్మణ్, రాష్ట్ర అధ్యక్షుడు వై.వి. రామిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎస్.వి.ఎస్. బాలసుబ్రమణ్యం, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి జి. రాజశేఖర్, డిగ్రీ కళాశాలల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాశీబాబు, ఇంజనీరింగ్ కళాశాలల విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముప్పాళ్ళ లక్ష్మణరావు, ఇంటర్మీడియట్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శరత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.వి. నరసయ్యతో పాటు సుమారు 200 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.

## ధనుర్మాస పూజలకు ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లు .అలేఖ్య తిరుమలతాజా మాజీ కౌన్సిలర్.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



వనపర్తి జిల్లా. కేంద్రంలోని శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ధనుర్మాస వ్రత మహోత్సవ లకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మరియు శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆశ్రమం నుండి శ్రీ త్రిదండి దేవనాథ రామానుజ జియర్ స్వామి ధనుర్మాస దార్మిక ప్రవచనాలు చేయుట గురించి విచ్చేస్తున్న సందర్భంగా ఆలయం చుట్టూ మున్సిపల్ సిబ్బందితో తగు ఏర్పాట్లు చేస్తూ పరిశీలిస్తున్న మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఉంగ్ల%శీ% తిరుమల్ విశేషంగా జరిగే ధనుర్మాస మహోత్సవాలకు మరియు జీయర్ స్వామి ప్రవచనాల కార్యక్రమాలలో పాల్గొని స్వామి వారి కృప కటాక్షాలు పొందాలని కోరుతున్నాము.

## వనపర్తి జిల్లా మూడవ చివరి విడత ఎన్నికలకు పటిష్టమైన పోలీసు భద్రత జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్.

**ఉదయం న్యూస్ వనపర్తి**



పోలింగ్ నుంచి ఫలితాల వెల్లడి వరకు పోలీసుల కఠిన పర్యవేక్షణ 1300 మంది పోలీసులతో కట్టుదిట్టమైన భారీ బందోబస్తు. పోలింగ్ కేంద్రాల వద్ద పూర్తి రక్షణ 163 %దీచీూ% అమలు. అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కఠిన పర్యవేక్షణ.ప్రశాంత ఎన్నికల కోసం రాత్రింబవళ్లు విధుల్లో పోలీసులు.గ్రామ పంచాయతీ చివరి ఘట్టం మూడవ విడత ఎన్నికలు జిల్లాలో పూర్తిగా ప్రశాంతంగా, నిర్భయంగా, పారదర్శకంగా జరిగేలా పోలీసుశాఖ అత్యంత పటిష్టమైన భద్రతా ప్రణాళికను అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి సునిత రెడ్డి, ఐపీఎస్. తెలిపారు. మొదటి, రెండవ విడతల ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా ముగియడంలో పోలీసు అధికారులు, సిబ్బంది ప్రదర్శించిన క్రమశిక్షణ, అప్రమత్తత ప్రశంసనీయమని పేర్కొన్నారు. అదే స్థాయిలో మూడవ విడతలో పెబ్బేర్ పానగల్ వీపనగండ్ల చిన్నంబావి శ్రీరంగాపూర్ మండలాలలో మొత్తం 87 గ్రామపంచాయతీలకు గాను 06 గ్రామపంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. మిగిత మొత్తం 81 గ్రామపంచాయతీలకు 1300 మంది పోలీసు అధికారులు సిబ్బందిచే ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రకాల పటిష్ట భద్రత ఏర్పాటు చేశామని ప్రతి ఒక్కరు బాధ్యతతో విధులు నిర్వహించి ఎన్నికల విజయానికి తోడ్పడాలని ఆమె కోరారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..మూడవ విడత ఎన్నికల సందర్భంగా పోలింగ్, కౌంటింగ్, ఫలితాల వెల్లడి వరకు ఎన్నికల భద్రత అనేది సమష్టి బాధ్యతని విధుల్లో ఉన్న సిబ్బంది సమయస్ఫూర్తితో, అప్రమత్తంగా వ్యవహరించాలని, పోలింగ్ ప్రారంభం నుంచి ఫలితాల వెల్లడి వరకు ప్రతి నిమిషం జిల్లావ్యాప్తంగా పోలీసుల కఠిన పర్యవేక్షణ కొనసాగుతుందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా జిల్లా వ్యాప్తంగా 1300 మంది పోలీసు సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసి, ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద పూర్తి రక్షణతో పాటు 163 %దీచీూ% (144 సెక్షన్) ను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నట్లు తెలిపారు. సమస్యాత్మక, సున్నిత ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా బృందాలు, మొబైల్ ప్యాట్రోలింగ్, చెక్‌పోస్టులు నిరంతరం పనిచేస్తున్నాయని వృద్ధులు, మహిళలు, దివ్యాంగులు ఎలాంటి భయం లేకుండా ఓటు హక్కును వినియోగించుకునేలా పోలీసు శాఖ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని, ప్రతి పోలింగ్ కేంద్రంలో సహాయక సిబ్బంది అందుబాటులో ఉంటారని ప్రజాస్వామ్యాన్ని బలపరిచే ఈ కీలక సమయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని, ఎలాంటి అనుమానాస్పద ఘటనలు కనిపించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు. శాంతియుత ఎన్నికలు భద్రమైన ప్రజాస్వామ్యం లక్ష్యంగా పోలీసు సిబ్బంది రాత్రింబవళ్లు అంకితభావంతో విధులు నిర్వహిస్తున్నారని ఎస్పీ తెలిపారు. విజయోత్సవ ర్యాలీలు, బైక్ ర్యాలీలు, డీజేలు, బాణాసంచాకు ఎలాంటి అనుమతి లేదని స్పష్టం చేశారు

## పల్స్ పోలియో మండల టాస్క్ ఫోర్స్ సమావేశం


**మాచవరం, ఉదయం న్యూస్, డిసెంబర్ 16 :**




రాబోయే డిసెంబర్ 21, 2025న నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని పురస్కరించుకుని, స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో మంగళవారం మండల స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ కీలక సమావేశం నిర్వహించింది.
ఈ సమావేశంలో మెడికల్ ఆఫీసర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల విద్యాశాఖ అధికారి, శిశు అభివృద్ధి ప్రాజెక్టు అధికారి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మరియు ఆరోగ్య కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు. సమావేశం ముఖ్యాంశాలు: అవగాహన కల్పన: పోస్టర్లను ఆవిష్కరిస్తూ, ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు వేయించేలా విస్తృత ప్రచారం చేయాలని నిర్ణయించారు. సమన్వయం: విద్యాశాఖ, అంగన్వాడీ మరియు ఆరోగ్య శాఖల సమన్వయంతో మండలంలోని ఐదేళ్ల లోపు పిల్లలందరినీ గుర్తించి టీకా వేయడమే లక్ష్యంగా ప్రణాళికలు రూపొందించారు. సిబ్బంది బాధ్యతలు: పోలియో కేంద్రాల వద్ద సిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, “పోలియో రహిత సమాజం కోసం తల్లిదండ్రులందరూ తమ ఐదేళ్ల లోపు పిల్లలకు తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి” అని కోరారు.

## రాబోయేది బి.ఆర్.ఎస్ ప్రభంజనం.

**ఉదయం న్యూస్ వనపర్తి.**



రెండవ విడత నూతన సర్పంచు విజేతలకు ఘన సన్మానం.గెలిచిన సర్పంచ్ కు శుభాకాంక్షలు,అభినందనలు తెలిపినమాజీ మంత్రి నిరంజన్ రెడ్డి .మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి రెండవ విడత సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన వనపర్తి మండల నాగమ్మ తాండ బి.ఆర్.ఎస్ సర్పంచ్, రాజి గోవింద నాయక్, మరియు ఉప సర్పంచ్ హనుమంతు నాయక్, మరియు వార్డు సభ్యులను ఘనంగా సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి.ఆర్.ఎస్ పార్టీకి అద్భుతమైన విజయాన్ని అందించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.అధికార పార్టీ అరాచకాలకు దౌర్జన్యాలకు ఎదురొడ్డి వీరోచితంగా పోరాడిన నాయకులకు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీపై ఉన్న వ్యతిరేకత ఈ ఎన్నికలలో ప్రస్ఫుటించిందని రాబోయేది బి.ఆర్.ఎస్ ప్రభుత్వము అని స్పష్టమైందని అన్నారు. గెలిచిన సర్పంచులు కష్టపడి పని చేసి ప్రజల మన్ననలు పొందాలని విజ్ఞప్తి చేశారు. రాబోవు ప్రభుత్వంలో అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమములో జిల్లా నాయకులు,మండల అధ్యక్షులు,మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర నూతన వాహనాన్ని ప్రారంభించిన సత్తెనపల్లి ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ

**సత్తెనపల్లి, ఉదయం న్యూస్, డిసెంబర్ 16 :**

సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు ముప్పాళ్ల మండలానికి చెందిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నూతన వాహనాన్ని సత్తెనపల్లి శాసన సభ్యులు కన్నా లక్ష్మీ నారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ బాధ్యతగా మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని అన్నారు.
గత ప్రభుత్వంలో చెత్త పై పన్ను వేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త పై పన్ను తొలగించారు అన్నారు.
స్వచ్ఛాంధ్రకోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి అన్నారు. ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ డబ్బాల నివారణకు స్వచ్ఛందంగా ప్రజలు చైతన్యంతో కట్టడి చేయాలి అన్నారు. కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్ తుగ్గలి నాగేంద్రను ఘనంగా సన్మానించిన మాజీ సర్పంచ్ మసాలా శీను



**తుగ్గలి:ఉదయం న్యూస్:**

ఉమ్మడి కర్నూలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా ఎన్నికైన తుగ్గలి నాగేంద్రను రామకొండ మాజీ సర్పంచ్ మసాలా శీను మంగళవారం రోజున తుగ్గలి లోని నాగేంద్ర నివాసం నందు మర్యాదపూర్వకంగా కలసి శాలువాను కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.రానున్న రోజులలో మరిన్ని గొప్ప గొప్ప పదవులను పొందాలని మాజీ సర్పంచ్ మసాలా శీను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాముడు,ఐటిడిపి సోషల్ మీడియా పత్తికొండ నియోజకవర్గ అధ్యక్షులు నాగరాజు,మోహన్ తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలను తెలియజేశారు.



## బీసీ సదస్సు

**ఉదయం న్యూస్ ఆళ్లగడ్డ**

విజయవాడలో లెమన్ హోటల్ నందు బీసీ సదస్సులో బోడే రామచంద్రయ్య యాదవ్ %BCY% పార్టీ అధ్యక్షులు, అధినేత గారి పిలుపుమేరకు నంద్యాల జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు ఇంటి వెంకటసుబ్బయ్య యాదవ్ గారు వారితోపాటు ఆళ్లగడ్డ జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ బీరువాల భాష బండారు నాగేశ్వరరావు హోమియోపతి డాక్టర్ జి వెంకట నరసయ్య బీసీ సంఘం ఉపాధ్యక్షుడు వెలుగోడు బీసీ సంఘం అధ్యక్షుడు రఘు రాముడు తదితరులు రాష్ట్ర ప్రజల అభ్యున్నతి కొరకు ఈ మీటింగ్ లోపాల్గొనడం జరిగింది

## ఆదోని ఎమ్మెల్యే పార్థసారధిని మర్యాదపూర్వకంగా కలిసిన నియోజకవర్గం బిజెపి నాయకులు

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**



ఎమ్మిగనూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గం ముఖ్య నాయకులు, కార్యకర్తలు ఆదోని శాసనసభ్యులు డాక్టర్ పార్థసారథి గారిని, నియోజకవర్గ కో కన్వీనర్ తొగట నరసింహులు గారి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు జగ్గాపురం చిన్న ఈరన్న గారు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గురజాల అయ్యపు రెడ్డి గారు, 3వ వార్డు అధ్యక్షులు గణప వీరేష్ గారు ,పట్టణ అధ్యక్షులు కోరిశెట్టి జట్టప్ప, మండల అధ్యక్షులు పార్లపల్లి వెంకటేష్,పట్టణ మహిళా అధ్యక్షురాలు రాజేశ్వరి గారు, మహిళా కార్యకర్తలు భాగ్య , లక్ష్మీ, పట్టణ ఓ బి సి అధ్యక్షులు బండా రవికుమార్, ప్రధాన కార్యదర్శి చేనేత శివ,సీనియర్ నాయకులు ఈరన్న గౌడ్, బండారవి, కనికే వీరేష్ పాల్గొన్నారు.

## పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ పోస్టర్ ఆవిష్కరణ

**రాయచోటి, డిసెంబర్ 16:(ఉదయం ప్రతినిధి)**



రాయచోటి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమానికి సంబంధించిన “ప్రతిసారి రెండు చుక్కలు %–% పోలియోపై నిరంతరం విజయం” అనే పోస్టర్‌ను అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీ ఆదర్శ్ రాజేంద్రన్ గారు ఆవిష్కరించారు. పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా చేపట్టిన ముఖ్యమైన ప్రజారోగ్య కార్యక్రమమని, దీని ప్రధాన లక్ష్యం పోలియోమైలిటిస్‌ను పూర్తిగా నిర్మూలించడమేనని జాయింట్ కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం కింద ఐదు సంవత్సరాల లోపు వయస్సు గల పిల్లలందరికీ నోటి పోలియో వ్యాక్సిన్ ను ఉచితంగా అందజేస్తారని వివరించారు. పల్స్ పోలియో రోజులలో ప్రత్యేకంగా నిర్వహించే రోగనిరోధకత డ్రైవ్‌ల ద్వారా వ్యాక్సినేషన్ చేయడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు, సమాజ సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ వలస కుటుంబాలు, చేరుకోవడానికి కష్టమైన ప్రాంతాల్లోని పిల్లలకు సైతం వ్యాక్సిన్ అందేలా గరిష్ట కవరేజీ సాధిస్తున్నారని పేర్కొన్నారు. 2014లో భారతదేశం పోలియో రహిత దేశంగా ప్రకటించబడిందని, ఆ స్థితిని కొనసాగించేందుకు పల్స్ పోలియో కార్యక్రమం నిరంతరం అమలు కావడం ఎంతో కీలకమని తెలిపారు. ఈనెల 21 ఆదివారం అర్హులైన ప్రతి పిల్లవాడిని సమీపంలోని పల్స్ పోలియో బూత్‌కు తీసుకువచ్చి వ్యాక్సిన్ వేయించి, దేశాన్ని పోలియో రహితంగా ఉంచడంలో తల్లిదండ్రులు, సంరక్షకులు సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఎం %ు% హెచ్‌ఓ శ్రీ లక్ష్మీ నరసయ్య, ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ జి. ఉషశ్రీ, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆదోని జిల్లా సాధనకై ప్రతి ఒక్కరు ఉద్యమించాలి

**కూటమి నాయకుల కుమ్ములాటలో ప్రజలను తప్పు దోవ పట్టించవద్దు**

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిది**




ఎమ్మిగనూరులోనే వైఎస్ఆర్ సర్కిల్లో ఆదోని జిల్లా సాధన జేఏసీ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు ఏడవ రోజుకు చేరాయి ఈరోజు దీక్షకు మద్దతుగా ఎంపీజే నాయకులు ఖాదిర్ ఇస్మాయిల్ షాషావలి చాందన్న వసుంధర పరశురాం మహేష్ బాబా అబ్దుల్ రహీం అజీమ్ దీక్షకు కూర్చోవడం జరిగింది ఈ దీక్షకు మద్దతుగా వీరశైవ లింగాయత్ మాజే కార్పొరేషన్ చైర్మన్ రుద్ర గౌడ్ అలాగే వైసిపి పార్టీ సమన్వయకర్త రాజీవ్ రెడ్డి అలాగే బిజెపి నాయకులు నందవరం గురురాజా స్వామి సంపూర్ణ మద్దతు తెలిపి ఆదోని జిల్లా అయితే ప్రతి ఒక్కరికి విద్యా వైద్యం వ్యవసాయం మరింత అందుబాటులో వస్తుందని అన్నారు ఆదోని పట్టణం అన్ని నియోజకవర్గాలకు మధ్యలో ఉందని ఎవరు పడితే వారు మా నియోజకవర్గం జిల్లా కావాలి అంటే ఎలా అని వారు ప్రశ్నించారు కూటమి ప్రభుత్వంలో నాయకులు ముందుగా ఒక్క వాటిపై రావాలని వారు బిజెపి నాయకులు ఒకలా టిడిపి పార్టీ నాయకులు ఒకలా జనసేన పార్టీ నాయకులు ఒకలా మాట్లాడి పశ్చిమ ప్రాంత ఐదు నియోజకవర్గాల ప్రజలను గందరగోళానికి గురి చెయ్యొద్దండని అని అన్నారు ఇది కేవలం ప్రజా ఉద్యమాన్ని ప్రజలను తప్పుదోవ పట్టించడమే అని వారు అన్నారు ఇకనైనా కూటమి ప్రభుత్వం స్పందించి ఆదోని జిల్లాను ఏర్పాటు చేయకపోతే వైయస్ వైయస్సార్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడి తాము ఆదోని జిల్లాగా ఏర్పాటు చేస్తామని వైసిపి సమన్వయకర్త రాజీవ్ రెడ్డి ఉద్ఘటించారు ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గణేష్ ఉదయ్ శేఖర్ కృష్ణ ఆఫ్రిది కాజా రఘు భతకన్నా,బలరాం, బాబులల్,స్వామి దాసు, నగేష్, నల్లన్న, రఫీ,వారి వారి అనుచర వర్గం పాల్గొన్నారు

# కృష్ణా నాయక్ కుటుంబానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి ఆర్థిక సహాయం.చీర్ల జనార్దన్ సాగర్.

**ఉదయం న్యూస్ వనపర్తి**



9వ వార్డు బోనమ్మ తాండకు చెందిన, ఆంగోత్ కృష్ణ నాయక్ గుండెపోటుతో మరణించడం జరిగినది అట్టి విషయాన్ని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి కి తెలియజేయడం జరిగినది వారు మృతుడు ఎలా చనిపోయారు అనే విషయాన్ని అడిగి తెలుసుకుని మృతుని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి మృతుడి భార్య ఆంగోత్ లక్ష్మి కి వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్దన్ సాగర్ ద్వారా 4000 రూపాయలను ఆర్థిక సహాయం అందించడం జరిగినది ఇట్టి కార్యక్రమంలో ఇట్టి కార్యక్రమంలో చీర్ల రాములు దాసరాజు భాస్కర్ రాంజీ నాయక్ 9వ వార్డుకమిటీ అధ్యక్షులు చీర్ల మన్నెంకొండ గుంటి రాజు చీర్ల నాగరాజు చీర్ల దేవేందర్ రాము నాయక్ రమేష్ నాయక్ రవీందర్ నాయక్ రాజు నాయక్ రాము తదితరులు పాల్గొని పూలమాలతో నివాళులు అర్పించినారు.

# నేడు మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలకు 730 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



డిసెంబర్ 16: నేడు మూడో విడత పోలింగ్ లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా పోలింగ్,ఓట్ల లెక్కింపు సజావుగా జరిగేలా 730 పోలీస్ సిబ్బందితో పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే తెలిపారు. ఈసందర్భంగా ముస్తాబద్ , ఎల్లారెడ్డిపేట, గంబిరావుపేట పోలీస్ స్టేషన్లలో ఎన్నికల విధులు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ ఎన్నికల విధులపై దిశానిర్దేశం చేశారు.ప్రశాంత వాతావరణంలో పారదర్శకం గా మూడవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించేందుకు రూట్ మొబైల్స్: 33 జోనల్ టీమ్స్ : 06 (ఇన్స్పెక్టర్ స్థాయి అధికారితో),క్విక్ రియాక్షన్ టీమ్స్ : 04 ,స్ట్రయికింగ్ ఫోర్స్ : 02 ఏర్పాటు చేసి మొత్తం 730 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నామన్నారుపోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎట్టి పరిస్థితుల్లోనూ పోలింగ్ కేంద్రాలను వదిలి వెళ్లరాదని,రూట్ మొబైల్ అధికారులు తమకు కేటాయించిన రూట్లలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలని,పోలింగ్ కేంద్రాల వద్ద,రూట్లలో ఎన్నికల ప్రశాంత వాతావరణానికి భంగం కలిగించే చిన్న సంఘటన ఎదురైన వెంటనే సంబంధిత ఉన్నతాధికారులకు సమాచారం అందించాలన్నారుఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధంనిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవుగ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (%వీజజ%) అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం, గెలిచిన అభ్యర్థులు లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు,బైక్ ర్యాలీలు డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధం అన్నారు. ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని,ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికీ బాధ్యత అని అన్నారు కార్యక్రమాల సిఐ లు ఎస్సై లు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

# సిరిసిల్ల భూపతి నగర్‌లో శ్మశానవాటిక స్థలం కబ్జాకు కన్నేసిన నాయకుడు

## గ్రామస్తుల ఆందోళన....

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఉదయం న్యూస్**



డిసెంబర్ 16 : సిరిసిల్ల జిల్లా మున్సిపల్ పరిధిలోని భూపతి నగర్‌లో వందలాది సంవత్సరాలుగా గ్రామ ప్రజల అంత్యక్రియలకు వినియోగిస్తున్న శ్మశానవాటిక భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భామని కుంటకు ఎదురుగా ఉన్న ఈ స్థలాన్ని, తమ తాతల, ముత్తాతలు , తండ్రుల కాలం నుండి అంటే సుమారు 100/150 .... సంవత్సరాలుగా వినియోగిస్తున్నామని గ్రామపెద్దలు చెబుతున్నారు గత రెండు సంవత్సరాలుగా బొడ్ల వెంకటేష్ అనే వ్యక్తి ఈ శ్మశానవాటిక భూమి తనదంటూ దౌర్జన్యానికి దిగుతున్నాడని, తమ అంత్యక్రియల హక్కుకు భంగం కలిగిస్తున్నాడని గ్రామస్తులు వాపోతున్నారు.మూడు రోజుల క్రితం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి మరణించగా శవ కార్యక్రమాలు బొడ్ల వెంకటేష్ దౌర్జన్యంగా శ్మశానవాటికలోకి ప్రవేశించి, ట్రాక్టర్‌తో ఆ ప్రాంతాన్ని దున్నించడం కలకలం రేపింది. ఈ ఘటనతో మృతుడి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు గతంలో ఈ భూమి వివాదంపై గ్రామస్తులు మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు అప్పటి కమిషనర్, సంబంధిత శాఖ అధికారులు స్థలాన్ని సర్వే చేసి, అది శ్మశానవాటిక కోసమే ఉద్దేశించిన భూమి అని నిర్ధారించి, వాడుకోమని చెప్పినట్లు గ్రామస్తులు తెలిపారు. అధికారులు సర్వే చేసి స్పష్టత ఇచ్చినా కూడా బొడ్ల వెంకటేష్ తన అఘాయిత్యాలను కొనసాగిస్తున్నాడని వారు మండిపడుతున్నారు.వందలాది సంవత్సరాల నుండి అంత్యక్రియలు జరుపుతున్న ఈ పవిత్రమైన శ్మశానవాటిక భూమిని కూడా కబ్జా చేయాలని చూస్తున్న బొడ్ల వెంకటేష్‌పై అధికారులు, ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకుని చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు. శ్మశానవాటిక భూమికి చట్టబద్ధమైన రక్షణ కల్పించి, తమకు న్యాయం చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు

# వనపర్తి జిల్లాలో మొదటి విడత రెండో విడత ,సర్పంచ్ ఎన్నికలలో గెలుపొందిన సర్పంచులకు, సన్మానించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి

**ఉదయం న్యూస్ వనపర్తి**



.గ్రామాలను సర్వోతో ముఖాభివృద్ధి సాధించేలా కలిసి పని చేయాలి.విజయం సాధించిన సర్పంచ్లను, ఉపసర్పంచులను, వార్డు సభ్యులను సన్మానించి అభినందించిన ఎమ్మెల్యేలి మొదటి విడత రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో విజయ్ సాధించిన సర్పంచులందరూ గ్రామ సర్వతోముఖాభివృద్ధికి నిత్యం కృషి చేయాలని గ్రామాల అభివృద్ధికి తాను ఎల్లవేళలా సహకరిస్తారని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. సవాయిగూడెం..సర్పంచ్ యామిని సురేష్ కుమార్ రెడ్డి.ఉప సర్పంచ్ నరసింహతో పాటు వార్డు సభ్యులు డేగ రాజేశ్వర్ రెడ్డి, సైదమ్మ, చింతల శీను, గంధం కృష్ణ యలను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు. మెంటే పల్లి సర్పంచ్ చిన్నపాక రాములు ఉప సర్పంచ్ మందకృష్ణయ్యలతో పాటు.వార్డ్ సభ్యులు శృతి, అలివేలు, విజయకుమార్, రవికుమార్ ను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించే అభినందించారు.కాశీం నగర్ గ్రామ సర్పంచ్ కుడికిల్ల వెంకటేష్ ని, ఉప సర్పంచ్ గోపాల్ నాయక్ ని, వీరితో పాటు వార్డు సభ్యులు రేవల్లి లావణ్య, తెలుగు కృష్ణయ్య,జి పావని రేవల్లి భారతి కుడికిల్ల శ్రీను ఆదిరాల గణేష్ ను ఎమ్మెల్యే కాలువలతో సత్కరించి అభినందించారు.చిమనగుంట పల్లి, గ్రామ సర్పంచ్ నీలమ్మ ని, ఉపసర్పంచ్ శివకుమార్ ని, వార్డు సభ్యులు నారాయణ విజయలక్ష్మి పీ లక్ష్మి మల్లమ్మ లను ఎమ్మెల్యే కాలువలతో సత్కరించారు.తూర్పు తాండ సర్పంచ్ సాలమ్మ బాలు తో పాటు ఉపసర్పంచ్ గోపాల్ నాయక్ వార్డు, సభ్యులు సీతమ్మ, మీరమ్మ, చౌక్లి ను సైతం ఎమ్మెల్యే శాలువల తో సత్కరించారు. పెద్దతాండ సర్పంచ్ ఆర్ జయమ్మ రూప్ సింగ్, ఉప సర్పంచ్ పార్వతి గార్లతోపాటు వార్డు సభ్యులు శాంతమ్మ పిక్లీ గోవిందమ్మ దేవమ్మలను ఎమ్మెల్యే శాలురతో సత్కరించి అభినందించారు.నాచహళ్లి గ్రామ సర్పంచ్ అబ్దుల్లా గ్రామ ఉపసర్పంచ్ చంద్రమౌళి తో పాటు వార్డు సభ్యులు చిట్టెమ్మ, రమేష్, పరమేశ్వర్, మొగులయ్య, తులసిలను సైతం ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు. దత్తాయపల్లి గ్రామ సర్పంచ్ వెంకటయ్య ఉపసర్పంచ్, వి కిషన్ వార్డు సభ్యులు అలివేలమ్మ, మల్లేష్, లక్ష్మి ఎం వెంకటయ్య దేవమ్మలను ఎమ్మెల్యే శాలువులతో సత్కరించు సన్మానించారు.పెద్దగూడెం తండా సర్పంచ్ వాల్య నాయక్ ని, ఉపసర్పంచ్ అబ్దుల్లా ని, వార్డు సభ్యులు జాంప్లా, రవీందర్ ,జయమ్మ, మోహన్, పార్వతమ్మ లను ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు. పామిరెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ మంజుల శ్రీశైలం తో పాటు ఉప సర్పంచ్ రాములమ్మ, వార్డు సభ్యులు శంకర్, లక్ష్మి, భాస్కర్, కావలి కృష్ణ, ఎండి ఖదీర్,మల్లయ్య ,కావలి నరేష్, ఉప్పరపల్లి, లక్ష్మిలను సైతం ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి అభినందించారు.

# రామకొండ గ్రామం నందు పొలం పిలుస్తోంది కార్యక్రమం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**




తుగ్గలి మండల పరిధిలోని గల రామకొండ గ్రామం నందు వ్యవసాయ శాఖ అధికారులు రైతుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని మంగళవారం రోజున నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు,పట్టు పరిశ్రమ శాస్త్రవేత్త డాక్టర్ రమ్య,డిస్టిక్ సెరికల్చర్ ఆఫీసర్ ఆంజనేయులు,ఏఎస్ఓ విజయ్ కుమార్,టెక్నికల్ అసిస్టెంట్ శివతేజ లు పాల్గొని పొలం పిలుస్తోంది కార్యక్రమం పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు మాట్లాడుతూ కందులను గవర్నమెంట్ మద్దతు ధరకు అమ్మదలచిన రైతులకు త్వరలోనే కందులు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేలా చేస్తామని, అలాగే రైతులు ఎవరికైనా ఎరువులు కావాల్సినట్లయితే మన రైతు సేవ కేంద్రాల్లో లభ్యం అవుతున్నాయని మరియు రైతులందరూ కూడా క్రాప్ డైవర్సిఫికేషన్ వైపు మొగ్గు చూపాలని, అలాగే సెరికల్చర్ ను కూడా అభివృద్ధి అయ్యేలా రైతులు చూసుకోవాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మసాలా శీను,ఏఈవోలు సరస్వతి, లక్ష్మీనారాయణ,అగ్రికల్చర్ అసిస్టెంట్స్ జాకీర్,సెరికల్చర్ అసిస్టెంట్స్, గ్రామ నాయకులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

# యువతను బానిస చేసే మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడుదాం....డివైఎఫ్ఐ

**ఉదయం న్యూస్: దేవనకొండ డిసెంబర్ 16**







యువతను యువశక్తిని బానిసలుగా, వ్యసనపరులుగా మార్చే మాదక ద్రవ్యాలకు వ్యతిరేక పోరాటాలలో యువత ముందుండాలని భారత ప్రజాతంత్ర యువజన సంఘం ( డివైఎఫ్ఐ) పోరాటాలకు అండగా నిలవాలని డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర, ఉపాధ్యక్షులు కే.బీ నాగేంద్ర,వీరేంద్ర నాయుడు లు పేర్కొన్నారు....

మంగళవారం నాడు దేవనకొండ మండల కేంద్రంలో డివైఎఫ్ఐ మండల ముఖ్య కార్యకర్తల సమావేశం సంఘం మండల ఉపాధ్యక్షులు జి ఎన్ ఆర్ నాగేంద్ర అధ్యక్షతన జరిగింది .ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ దురాశతో కొంతమంది స్వలాభం కోసం చేస్తున్న డ్రగ్స్, గంజాయి వ్యాపారాల వలన యువత బానిసలుగా మారి సమాజానికి, కుటుంబానికి వ్యతిరేకంగా మారుతున్నారని డ్రగ్స్ కు దూరంగా యువత ఉండాలని వారు పేర్కొన్నారు డ్రగ్స్ పై అవగాహన కల్పించేందుకు అధికారులు కలిసి రావాలని అదేవిధంగా మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా కఠినంగా అధికారులు వ్యవహరించాలని వారు పేర్కొన్నారు త్వరలో మండల వ్యాప్తంగా భారత ప్రజాతంత్ర యువజన సంఘం (డివైఎఫ్ఐ )ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు... అదేవిధంగా మండలంలోని మౌలిక సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నారని గ్రామీణ ప్రాంతాల అంతర్గత రోడ్లు అధ్వాన పరిస్థితిలో ఉన్నాయని గ్రామాల్లో సి.సి రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ లేక సరైన విద్యుత్ సదుపాయం అందక ప్రజలు తీవ్ర ఇక్కడ గురవుతున్నారని మౌలిక సదుపాయాలు త్వరలో డివైఎఫ్ఐ అన్ని గ్రామాల్లో సర్వే చేసి మండల వ్యాప్తంగా దశల వారి ఆందోళన కార్యక్రమానికి శ్రీకారం చూస్తుందని వారి పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మండల నాయకులు రవితేజ రంగస్వామి రాముడు లోకయ్య తదితరులు పాల్గొన్నారు

# వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తను అదుపులోకి తీసుకున్న పోలీసులు బద్వేల్ వాసి శ్రీనివాసులు రెడ్డి అరెస్టు

**బద్వేలు ఉదయం ప్రతినిధి**




సీఎం చంద్రబాబు, పవన్‌పై అసభ్యకర పోస్టులు పెట్టిన వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తకువైట్ నుంచి తిరిగి వస్తుండగా శంషాబాద్ ఎయిర్ పోర్టులో శ్రీనివాసులరెడ్డి అరెస్ట్‌నిందితుడిపై ఏపీ వ్యాప్తంగా 40కి పైగా కేసులు నమోదుముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్‌పై సోషల్ మీడియాలో అసభ్యకర పోస్టులు పెట్టిన ఆరోపణలపై వైసీపీ సోషల్ మీడియా కార్యకర్త శ్రీనివాసులరెడ్డిని కడప పోలీసులు అరెస్టు చేశారు. కువైట్ నుంచి తిరిగి వస్తున్న అతడిని శంషాబాద్ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.కడప జిల్లా బద్వేలుకు చెందిన శ్రీనివాసులరెడ్డి, ఎన్నికల ఫలితాల తర్వాత కువైట్‌కు వెళ్ళిపోయాడు. అయితే, అతను తిరిగి భారత్ వస్తున్నాడన్న కచ్చితమైన సమాచారంతో కడప పోలీసులు శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుని నిఘా పెట్టారు. విమానం దిగిన వెంటనే అతడిని అరెస్ట్ చేసి కడపకు తరలించారు.గత ప్రభుత్వ హయాంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్, లోకేశ్‌పై శ్రీనివాసులరెడ్డి తరచూ అభ్యంతరకర రీతిలో పోస్టులు పెట్టేవాడని ఆరోపణలు ఉన్నాయి. ఈ మేరకు అతనిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 40కి పైగా కేసులు నమోదయ్యాయి. నిందితుడిని మంగళవారం కోర్టులో హాజరుపరచనున్నట్లు పోలీసులు వెల్లడించారు.

# నేడు బొందిమడుగుల గ్రామానికి ఎమ్మెల్యే శ్యాంబాబు రాక

దాదాపు 59 లక్షలపైగా నిధులతో ప్రారంభించిన అభివృద్ధి పనులను ప్రారంభించనున్న ఎమ్మెల్యే. గ్రామ సర్పంచ్ ఎండా చౌడప్ప.

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల బొందిమడుగుల గ్రామంలో ముగిసిన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు బుధవారం రోజున ఉదయం 10 గంటలకు విచ్చేయుచున్నట్లు బొందిమడుగుల గ్రామ సర్పంచ్ ఎండా చౌడప్ప,సర్పంచ్ గౌరవ సలహాదారులు సలింద్ర ప్రతాప్ యాదవ్ లు తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో 9 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన సీసీ రోడ్డును మరియు 49.5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన బొందిమడుగుల బ్రిడ్జిను బుధవారం రోజున ఎమ్మెల్యే ప్రారంభిస్తున్నట్లు వారు తెలియజేశారు. కావున ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మండల పరిధిలోని గల టిడిపి నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు తెలియజేశారు.



# రహదారుల అభివృద్ధి టిడిపి తోనే సాధ్యం... ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**

గ్రామీణ ప్రాంతాలలో రహదారుల అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలు అమలు చేయడం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమవుతుందని పత్తికొండ శాసనసభ్యులు కె.ఈ శ్యామ్ కుమార్ అన్నారు.మంగళవారం రోజున బెంగళూరు%–%మంత్రాలయం ప్రధాన రహదారికు సంబంధించి గుత్తి ఎర్రగుడి నుండి జొన్నగిరి వరకు 5 కోట్ల రూపాయలతో రోడ్డు నిర్మాణ పనులు చేపట్టేందుకు జి.ఎర్రగుడి గ్రామంలో ఎమ్మెల్యే కే.ఈ శ్యామ్ కుమార్ భూమి పూజను నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే.ఈ శ్యాం కుమార్ మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన ప్రతి హామీని తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధితో పాటుగా సంక్షేమ పథకాలను కూడా ప్రభుత్వం ప్రజలకు చేరవేస్తుందని ఆయన తెలిపారు.రాష్ట్రంలోని గల రోడ్డు సమస్యలన్నిటిని కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తుందని ఆయన తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో రోడ్లు భవనాల శాఖ ఈఈ పద్మనాభ రెడ్డి, డిఈఈ శివరుద్ర కుమార్,ఏఈ సునీల్ కుమార్,ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ శాఖ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర, మాజీ సర్పంచ్ మనోహర్ చౌదరి,తిమ్మయ్య చౌదరి,మాజీ సర్పంచ్ బీసీ వెంకట స్వామి,మాజీ వైస్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, జొన్నగిరి విద్యా కమిటీ చైర్మన్ మిద్దె రవి కుమార్,మిద్దె వెంకటేష్ యాదవ్,ఉప్పర్లపల్లె సొసైటీ అధ్యక్షులు అప్పా వేణుగోపాల్,శ్రీనివాసులు గౌడు, మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు తిరుపాల్ నాయుడు, వెంకట్రాముడు చౌదరి,సోమశేఖర్ గౌడ్,జొన్నగిరి సర్పంచ్ ఓబులేసు, కాంట్రాక్టర్ మహేశ్వర్ రెడ్డి తదితర టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం



## గ్రామాలలో పర్యటించిన జనసేన మండల నాయకులు

**ఉదయం న్యూస్ :దేవనకొండ డిసెంబర్ 16**





ఆలూరు నియోజక వర్గం జనసేన పార్టీ ఇంచార్జి తెర్నేకల్ వెంకప్ప అదేశాల మేరకు దేవనకొండ మండలం గుమ్మరాళ్ల గ్రామం లో దేవనకొండ జనసేన మండల నాయకులు పర్యటించి అక్కడున్న సమస్యలు ప్రజలను అడిగి తెలుసుకున్నారు అక్కడున్న ప్రధాన సమస్య సీసీ రోడ్డు లేక చాలా ఇబ్బంది పడుతున్నాము అని తెలియజేశారు ఎలక్షన్ ప్రచారంలో భాగంగా గతంలో కూడా తెర్నేకల్ వెంకప్పకి చెప్పుకోవడం జరిగినది అని వారు తెలియజేశారు ప్రచారంలో భాగంగా మా గ్రామంలో ఇంతవరకు సిసి రోడ్లు లేవని తెలియజేసినప్పుడు తెర్నేకల్ వెంకప్ప మాట ఇచ్చిన ప్రకారం తొందర్లో సిసి రోడ్డు నిర్మాణం చేపట్టి గ్రామ ప్రజల కు ఇచ్చిన మాట నెరవేరుస్తామని దేవనకొండ మండల నాయకులు ఆ గ్రామ ప్రజలకు తెలియజేశారు మీకున్న సమస్యలన్నీ తెర్నేకల్ వెంకప్ప అన్నా దృష్టికి తీసుకెళ్లి అతి తొందరలోనే రోడ్ల నిర్మాణం చేపట్టేలా చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది
ఈ కార్యక్రమంలో దేవనకొండ మండల కన్వీనర్ వీరేష్ జనసేన పార్టీ మండల నాయకులు నందు, రామ్ లక్ష్మణ , కృపాకర్ మరియు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది

# శిరివెళ్ళ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా శోభా నాగిరెడ్డి 57వ జయంతి వేడుకలు

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



యామ గురప్ప ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాల నిర్వహణలిశోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నాయకుల నివాళులువిద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకల పంపిణీచదువుతోనే ఉన్నత స్థాయికి చేరుకోవాలి ఆళ్లగడ్డ అభివృద్ధిలో భూమా శోభా నాగిరెడ్డి సేవలు చిరస్మరణీయంలిరాయలసీమ రాజకీయాల్లో శక్తివంతమైన నాయకురాలిగా శోభా నాగిరెడ్డిటిడిపి సీనియర్ నేత మాజీ జడ్పిటిసి యామ గురప్పశిరివెళ్ళ : శోభా నాగిరెడ్డి 57వ జయంతి సందర్భంగా శిరివెళ్ళ కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు , మాజీ జడ్పీటీసీ యామ గురప్ప ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షు లు కొండబోయిన బాల చంద్రుడు, ఎంపీటీసీ యాయ శ్రీనివాసులు, టీడీపీ యువ నేత యామ శ్రీకాంత్, పసుల కిట్టు తదితర నాయకులు పాల్గొని శోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆమె సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.శోభా నాగిరెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని విద్యార్థిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్నులు, పలకలను యామ గురప్ప చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ చదువుతోనే సమాజంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని నాయకులు సూచించారు.ఈ సందర్భంగా యామ గురప్ప మాట్లాడుతూ... ఆళ్లగడ్డ నియోజకవర్గ అభివృద్ధికి భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి చేసిన సేవలు చిరస్మరణీయమని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం వారు నిరంతరం కృషి చేశారని తెలిపారు. ముఖ్యంగా విద్య, వైద్య రంగాల అభివృద్ధికి శోభా నాగిరెడ్డి చేసిన సేవలను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి అని అన్నారు.అలాగే రాయలసీమ రాజకీయాల్లో శోభా నాగిరెడ్డి ఒక శక్తివంతమైన నాయకురాలిగా ఎదిగి, మహిళలకు ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసిన ఆమె జీవితం నేటి తరానికి మార్గదర్శకమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ఘనంగా దివంగత భూమా శోభా నాగిరెడ్డి 57వ జయంతి వేడుకలు.

**ఉదయం న్యూస్ రుద్రవరం**



మాజీ ఎమ్మెల్యే దివంగత భూమా శోభ నాగిరెడ్డి 57 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంగళవారం మండలంలోని ఆలమూరు గ్రామంలో మిత్రమా సేవా సమితి ఆధ్వర్యంలో భూమా అభిమానులు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు జన సైనికులు దివంగత భూమాశోభా నాగిరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మిత్రమా సేవాసమితి అధ్యక్షులు గోవిందరెడ్డి మాట్లాడుతూ నిత్య జీవితంలో ప్రతి మనిషి పరుగుల పయనం చేస్తున్నారు. ప్రతి పౌరుడు సమాజ సేవ కోసం తన వంతు కృషిగా కాస్తయినా సమయం కేటాయించాలని కోరారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తమదైన శైలిలో భూమా దంపతులు అలుపెరుగని రాజకీయ నేతలగా ప్రజల హృదయాలలో చిరస్మరణీయంగా నిలిచారని అలాంటి మహా నేతలను స్ఫూర్తిగా తీసుకొని సమాజ శ్రేయస్సు కోసం తన తోటి వారి కోసం నిస్వార్థంగా పనిచేయాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులుబుడ్డా శెట్టి అంజి ,పత్తి శివకుమార్ , కరీముల్లా , గంప ఓబులేష్, అంగటి భాష తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### అంగన్వాడి టీచర్ లకు సెల్ ఫోన్ ల పంపిణి కార్యక్రమం లో సిడిపిఓ లలిత

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**



అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సిడిపిఓ లలిత అంగన్వాడీ టీచర్లను ఆదేశించారు.
మంగళవారం అంగన్వాడీ టీచర్లకు, సిడిపిఓ అంగన్వాడి కేంద్రాలకు శ్యాంసంగ్ 5జి సెల్ ఫోన్ లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లల పోషణ, ఆరోగ్యం మెరుగుపడే విధంగా పనిచేయాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో స్థలం ఉన్న చోట కిచెన్ గార్డెన్ తయారు చేసి, ఆకు కూరలు పండించి, పిల్లలకు ఇచ్చే భోజనం తయారుచేయాలని సూచించారు. అంగన్వాడీలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తీవ్రమైన పోషకాహార లోపం, మితమైన పోషకాహార లోపం గల పిల్లలను ఏవిధంగా గుర్తిస్తారు? వారి ఆరోగ్యం కొరకు ఏం చర్యలు తీసుకుంటున్నారు అని ప్రశ్నించారు..పిల్లలకు మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలన్నారు.. పిల్లలు పరిశుభ్రం గా ఉండాలని, వారి ఆరోగ్యం పైన ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.ఎత్తులు , బరువులను పరిశీలించి, సక్రమంగా నమోదు చేయాలని ఆదేశించారు. శాంసంగ్ 5జి ఫోన్ లను ప్రభుత్వం అందించిందని, ఫోన్ లలో ఉన్న యాప్ లపై, ప్రతిరోజు వారు చేయవలసిన కార్యకలాపాలపై కూడా పూర్తి అవగాహన తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రంగనాథ, లిక్కి వినోద్ కుమార్,%దీూజ%, సూపర్వైజర్స్ అంబికా, త్రివేణి, సుధారాణి ఆఫీస్ సిబ్బంది మరియు అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు



## ఆత్మ రైతులకు శిక్షణ కార్యక్రమం

**హొలగుంద ఉదయం న్యూస్**

మండలంపరిధిలో సులువాయి కోయిల తోట గ్రామంలో మంగళవారం ఆత్మ ఆధ్వర్యంలో రైతు సేవ కేంద్రంలో రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్య అధికారిగా ఆలూరు ఏ డి ఏ వ్యవసాయ అధికారి చెంగల్ రాయుడు మాట్లాడుతూ రైతులు భూసార పరీక్షలు ఎంచుకోవాలి అతడి పంటలు సాగు మార్పు చేసుకోవాలని సాగులో రైతులు నష్టపోకుండా చర్య తీసుకోగలరుఅదేవిధంగా ప్రకృతి వ్యవసాయానికి కృషి చేయాలని తక్కువ పెట్టుబడి పెట్టి ఎక్కువ లాభాలుకు చేసుకునేలా చూడాలన్నారు ఈ కార్యక్రమంలో తిమ్మారెడ్డి సంజీవరెడ్డి గోపాల్ రెడ్డి సత్యం రెడ్డి వ్యవసాయ అధికారి ఏవో ఆనంద్ లోకదల్ఏఈఓ విరుపాక్షి రైతులు పాల్గొన్నారు

## పత్తికొండ మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి మృతి

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**



పత్తికొండ మండల చెందిన మాజీ ఎంపీపీ యు లక్ష్మీదేవి (75) జూటూరు గ్రామంలోని స్వగృహంలో అకస్మాత్తుగా మృతి చెందారు. ఆమె1998 నుంచి2000 వరకు పత్తికొండ కాంగ్రెస్ ఎంపీపీ పనిచేశారు. సామాన్య రాలిగా, పిలిస్తే పలికే నాయకురాలుగా ప్రజల్లో మంచి పేరు ఉంది. మరువలేనివని పలువురు నాయకులు కొనియాడారు. విషయం తెలుసుకున్న పలువురు నాయకులు ఆమె మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## రాతన గ్రామంలో టిడిపి కార్యకర్త అనారోగ్యంతో మృతి

**పత్తికొండ నూర్ (ఉదయం న్యూస్)**



తుగ్గలి మండలం మండలంలోని రాతన గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్త మేకల లక్ష్మన్న అనారోగ్యంతో మృతి చెందాడు. మంగళవారం ఆయన భౌతికకాయానికి టీడిపి నాయకులు,కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.మృతుడి కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా కల్పించారు.

## ఎన్నికల సంస్కరణలపై ఆసక్తిలేని కాంగ్రెస్ ?

కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకపోవడంతో నానా తంటాలు పడుతోంది. పదేళ్లపాటు యూపిఎ ద్వారా ఓ వెలుగు వెలిగి నానా అరాచకాలకు పాల్పడింది. ఆనాడు పదేళ్లు ఎలా అధికారంలోకి వచ్చిందన్నది చెప్పడం లేదు. కేవలం ఓటు చోరీపైనే అధికారంలోకి వచ్చారా అన్నది ప్రజలకు చెప్పాలి. స్వాతంత్ర్యానం తరం అనేక ఏళ్లపాటు అధికారంలో ఉంది. అప్పుడు మరి ఓటు చోరీ చేశారా అన్నది చెప్పాలి. పార్లమెంటు లో ఓటు చోరీ సందర్భంగా కొన్ని మౌళిక ప్రశ్నలు ఉత్పన్నమయ్యాయి. వాటికి కాంగ్రెస్ పార్టీ, విపక్ష నేత రాహుల్ సమాధానం చెప్పలేక పోయారు. హోంమంత్రి అమిత్ షా అనేక విషయాలను ప్రస్తావించారు. స్వాతంత్ర్యానంతరం ఎవరు ప్రధానిగా ఉండాలని ఓటింగ్ జరిగితే అంతా సర్దార్ పటేల్ పేరు చెప్పారు. కానీ నెహ్రూ మాత్రమే ప్రధాని అయ్యారు. ఇందిర హయాంలె అలహాబాద్ హైకోర్టు, ఆమె ఎన్నిక చెల్లదని తీర్పు చెప్పింది. అలాగే ప్రధాన న్యాయమూర్తుల సీనియారిటీని కాదని ఐదో స్థానంలో ఉన్న వ్యవక్తిని చీఫ్ జడ్జిగా నియమించారు.ఇలా అనేక అంశాలను అమిత్ షా ప్రస్తావించారు. ఇవన్నీ ఎందుకు చర్చించాలంటే ... కాంగ్రెస్ అధికారం కోల్పోతే ఓట్ చోరీ జరగిందని ఇటీవల రాహుల్ రంకెలు వేస్తున్నారు. ఢిల్లీలో ర్యాలీలు తీసి నానా హంగామా చేశారు. నిజానికి సర్‌పై చర్చలో ప్రధాన అంశాలేవీ చర్చకు రాలేదు. ఎన్నికల సంస్కరణలపై చర్చలో కాంగ్రెస్‌కు పెద్దగా ఆసక్తి లేదు. కేవలం ఓట్ల తొలగింపుపైనే కాంగ్రెస్ మండిపడుతోంది. అయితే పాక్, బంగ్లాదేశ్‌ల నుంచి అక్రమంగా వసలవచ్చిన వారి ఓట్లను తొలగించడం ద్వారా ఎన్నికల సంఘం తన విధిని తాను చేసుకుంటూ పోతోంది. రాజ్యాంగ సంస్థ అయిన ఎన్నికల సంఘాన్ని తప్పుపట్టడం ద్వారా రాహుల్ రాజ్యాంగ ద్రోహానికి పాల్పడ్డారనే భావించాలి. అలాగే భారత రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో పేర్కొన్న పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం కింద దాఖలైన ఫిర్యాదులపై చట్టసభల స్పీకర్ ఉత్తర్వులు వెలువరించటానికి కాలవ్యవధిని నిర్దేశిస్తూ సుప్రీంకోర్టు గత తీర్పుల్లో ప్రకటించింది. కోర్టు ధిక్కార ఉత్తర్వుల దాకా వెళ్లిన దాఖలాలూ ఉన్నాయి. అయినా, రాజ్యాంగం ప్రసాదించిన విచక్షణ హక్కును సభాపతి సహేతుకమైన సమయంలో ఉపయోగించట్లేదనేది వాస్తవం. దీనిని ఎక్కడా రాహుల్ ప్రస్తావించలేదు. పార్లమెంట్ చర్చలో ఎక్కడా ఫిరాయింపులపై మాట్లాడడం లేదు. ఎందుకంటే ఒక రాజకీయ పార్టీ టికెట్‌పై ఎన్నికల్లో గెలిచిన ఒక సభ్యుడు ఎన్నికల తర్వాత అధికార పార్టీలో చేరడం అలవాటు చేసుకున్నాడు. దేశవ్యాప్తంగా ఇది జరుగుతోంది. గెలిచిన వారు మరో రాజకీయ పార్టీలో చేరటం ఆనవాయితీగా మారింది. ఒక రాజకీయ పార్టీ ప్రతినిధిగా ఎన్నుకోబడిన సభ్యుడు ఆ ఓటర్ల తీర్పును కాలరాచి తన ఇష్టానుసారంగా అధికారంలో ఉన్న పార్టీలోకి మారిపోతున్నారు. పార్టీలు మారే ఈ విధానం మొట్టమొదటగా హర్యానాలో 'ఆయారామ్ గయారామ్'గా, ప్రచారంలోకి వచ్చింది. అధికారంలో ఉన్న పార్టీలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధికి నిధులు ఎక్కువగా తెచ్చుకునే అవకాశం ఉంటుందని చెప్పడం ద్వారా రాజకీయ పార్టీలు ప్రజలను వంచిస్తున్నాయి. అంటే విపక్షంలో ఉంటే నియోజకవర్గ అభివృద్ధిని పట్టించుకోక పోవడం అధికార పార్టీ తప్పిదంగా గుర్తించాలి. ఇలా పార్టీలు మారడం తెలుగు రాష్ట్రాల్లో చూశాం. తన నియోజక వర్గంలోని ఓటర్ల అభీష్టం మేరకే అధికార పార్టీ కండువా కప్పుకొన్నట్టు చెప్పుకోవటం సాకు మాత్రమే. అక్రమంగా వెనుకేసుకున్న ఆస్తులను సీబీఐ లేదా ఇతర దర్యాప్తు సంస్థల నుంచి కాపాడుకునేందుకు, దర్యాప్తులు జరగకుండా చూసుకునేందుకు చేస్తున్న విన్యాసాలు తప్ప మరోటి కాదు. ఇది కళ్లకు కనిపిస్తున్న నిజం. కోర్టుల్లో కేసులు నడుస్తున్నాయి. దీనిపై పార్లమెంటులో చర్చించడం రాహుల్‌కు ఇష్టం ఉండదు. ఎందుకంటే కాంగ్రెస్ పార్టీ ఇవన్నీ ప్రోత్సహించింది. ఇలా చర్చిస్తే తమ బండారం ఎక్కడ బయట పడుతుందో అన్న భయం. అందుకే అక్రమంగా ఉన్న ఓట్లను తొలగించడం రాహుల్‌కు నచ్చదు. ఓట్ చోరీ అంటూ ప్రచారం చేసి బీహార్‌లో బొక్కబోర్లా పడ్డారు. కాంగ్రెస్ ఓట్ చోరీకి ఇండియా కూటమితో సంబంధం లేదని కాశ్మీర్ సిఎం ఒమర్ అబ్దుల్లా తాజాగా చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌కు కనువిప్పు కావాలి. ఇండియా కూటమిలో దీనిపై స్పష్టత లేదా ఏకాభిప్రాయం లేదని అర్థం అవుతోంది. 'పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం' అనేది ఒకటి ఉన్నదని, దానికి కట్టుబడి ఉండాలనే నియమం చాలామంది చట్టసభల సభ్యుల్లో కనపడడం లేదు. ప్రతిపక్షం నుంచి అధికార పార్టీలో చేరిన సభ్యుల సభ్యత్వం రద్దు ఫిర్యాదులు ఎంతకాలానికి పరిష్కారమవుతాయో చెప్పలేని పరిస్థితి నెలకొన్నది. ఐదేండ్ల సభ కాలపరిమితి కూడా ముగిసిపోతోంది. కోర్టుల్లో కూడా కేసులు తేలడం లేదు. తెలంగాణలో వేములవాడ ఎమ్మెల్యేగా ఉన్న చెన్నమనేని రమేశ్ పౌరసత్వ వివాదం దాదాపు ఓ దశాబ్ద కాలం నడిచింది. ఆయన భారత పౌరుడా కాదా అన్నది కూడా తేల్చడంలో ఏళ్లు పడితే ఎలా. ఇవన్నీ కూడా ఎన్నికల సంస్కరణలో చర్చించాల్సిన అంశాలే. ఎన్నికల అంశాలన్నింటిని చర్చించి పారదర్శక విధానాలు అవలంబించాలి. అప్పుడే మన ఎన్నికల వ్యవస్థ పటిష్టంగా ఉంటుంది. అది చేయకుండా కేవలం ఓట్ చోరీ అంటూ అక్రమ వలసదారులకు అండగా దేశంలో స్థానం కల్పించడం దేశద్రోహమే అవుతుంది. అందువల్ల సమగ్ర ఎన్నికల సంస్కరణలపై చర్చ జరగాలి. తద్వారా రాహుల్ మంచి ఇమేజ్ సంపాదించుకోవచ్చు. అందుకు కాంగ్రెస్ పూనుంటే బాగుండేది.

ఎడిటర్: సి. శేఖర్ యం

# అధిక వడ్డీ ఆశతో డబ్బులేస్తున్నారా?




బ్యాంకులు అధిక వడ్డీ ఆఫర్ చేస్తున్నాయని మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారా? అయితే, ఎఫ్‌డీల్లోనూ కొన్ని ప్రతికూలతలు ఉన్నాయి. అసలు ఫిక్స్‌డ్ డిపాజిట్ వల్ల ఎలాంటి నష్టాలు ఉంటాయి, ఎందుకు బ్యాంకులో డబ్బులు దాచుకోకూడదు అనేందుకు 5 రకాల కారణాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం.

అధిక వడ్డీ ఆశతో బ్యాంకులో డబ్బులేస్తున్నారా? కష్టపడి సంపాదించిన డబ్బులను ఎలాంటి రిస్క్ లేకుండా అధిక వడ్డీ అందించే పెట్టుబడి మార్గంలో పెట్టి రాబడి అందుకోవాలని చాలా మంది భావిస్తుంటారు. అలాంటి వారు ముందుగా ఆలోచించేంది బ్యాంకులు అందించే ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకాలే. ఇటీవలి కాలంలో బ్యాంకులు సైతం గరిష్ఠ వడ్డీ రేట్లు అందిస్తున్నాయి. కొన్ని స్పెషల్ స్కీమ్స్ ద్వారా అదనపు వడ్డీని అందిస్తున్నామని చెబుతున్నాయి. దీంతో ఆయా పథకాల్లో తమ డబ్బులను డిపాజిట్ చేస్తున్న వారి సంఖ్య పెరుగుతోంది. ప్రస్తుతం చాలా బ్యాంకుల్లో 7 శాతానిపైగా వడ్డీ రేట్లు ఉన్నాయి. మంచి రాబడి కోరుకునే వారు ఇప్పుడు డిపాజిట్ చేయడానికి మంచి సమయంగా చెప్పవచ్చు. కొన్ని చిన్న బ్యాంకుల్లో ఏకంగా 9 శాతం మేర వడ్డీ రేట్లు ఉన్నాయి. అయితే, బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసే ముందు వాటిలో ఉండే ప్రతికూలతలు సైతం తెలుసుకోవాలి. చాలా మందికి పోస్ట్ ట్యాక్స్ రిటర్న్లు అనేవి 5 శాతం వడ్డీతో అందుతాయి. అలాగే ఫిక్స్‌డ్ డిపాజిట్ అమౌంట్ పై వచ్చే వడ్డీ పైనా ట్యాక్స్ పడుతుంది. రాబడి తగ్గిపోతుంది పన్నుల కారణంగా మీ చేతికి అందే సంపద మొత్తం చాలా తగ్గిపోతుందని చెప్పవచ్చు. ద్రవ్యోల్బణ ప్రకారం చూసుకుంటే దీర్ఘకాలంలో మీ రాబడిలో భారీగా కోత పడుతుంది.

ఉదాహరణకు పైన పేర్కొన్నట్లు 5 శాతం రిటర్న్లు అనేవి యావరేజ్ కన్స్యూమర్ ఇన్‌ఫ్లేషన్ రేటుతో పోల్చినట్లయితే చాలా తక్కువ అని చెప్పవచ్చు. ఇది దీర్ఘకాలంలో మీ సంపదను మరింత తగ్గిస్తుంది. ట్యాక్స్ సేవింగ్స్‌కు సరైనది కాదు ఇన్‌కమ్ ట్యాక్స్ యాక్ట్‌లోని సెక్షన్ 80సీ కింద ట్యాక్స్ సేవింగ్స్ కోసం చాలా మంది 5 ఏళ్ల మెచ్యూరిటీ టెన్యూర్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో పెట్టుబడి పెడుతుంటారు. సెక్షన్ 80 సీ ద్వారా ట్యాక్స్ డిడక్షన్ లిమిట్ రూ. 1.5 లక్షల వరకు మాత్రమే ఉంటుంది. ఫిక్స్‌డ్ డిపాజిట్ల ద్వారా వచ్చే రాబడి ట్యాక్స్ పరిధిలోకి వస్తుంది కాబట్టి ట్యాక్స్ సేవింగ్స్ కోసం ఎఫ్‌డీ చేయడం అంత ప్రభావవంతమైన ఎంపిక కాదని చెప్పవచ్చు. ముఖ్యంగా శాలరీ అందుకునే వారు, ఇతర వేతన జీవులు బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు కాకుండా పీపీఎఫ్, వీపీఎఫ్, ఎన్‌పీఎస్ వంటి ఇతర ట్యాక్స్ ఫ్రీ రిటర్న్లు ఇచ్చే పథకాలను ఎంచుకోవడం ఉత్తమం. రూ.5 లక్షల వరకే బీమా కవరేజీ మీరు బ్యాంకులో ఎంత మొత్తంలో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసినా మీకు రూ.5 లక్షల వరకే ఇన్సూరెన్స్ భద్రత ఉంటుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ ఆధ్వర్యంలోని డీఐసీజీసీ ఇన్సూరెన్స్ అనేది రూ.5 లక్షల వరకు బీమా రక్షణ కల్పిస్తుంది. అయితే, పోస్టాఫీసు స్కీమ్ పీపీఎఫ్, ఎన్ఎస్‌సీ, కేవీపీ వంటివి గ్యారంటీ రిటర్న్లు ఇస్తాయి. వాటికి కేంద్ర ప్రభుత్వ హామీ ఉంటుంది. అలాగే ట్యాక్స్ బెనిఫిట్స్ కూడా ఉంటాయి. దీర్ఘకాలం పాటు ఇన్వెస్ట్ చేసి మంచి రాబడి కోరుకునే వారికి ఎఫ్‌డీ సరైన మార్గం కాదనే చెప్పాలి. బ్యాంక్ ఎఫ్‌డీతో పోలిస్తే పీపీఎఫ్, వీపీఎఫ్, ఎన్‌పీఎస్ అనేవి ట్యాక్స్ ఫ్రీ రిటర్న్లు అందిస్తాయి. అలాగే పలు మ్యూచువల్ ఫండ్స్ సైతం దీర్ఘకాలంలో ఎక్కువ రాబడిని ఇస్తాయి. అయితే, మూచ్యువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేసే వారు నిపుణుల సలహాలు తీసుకుని ఇన్వెస్ట్ చేయాలి.

# ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి అప్‌డేట్ చేయాల్సిందేనా?



మీరు ఆధార్ కార్డు తీసుకొని 10 సంవత్సరాలకుపైగా అయిందా? అప్పటి నుంచి దాంట్లో ఏం అప్‌డేట్ చేయలేదా? మరి 10 సంవత్సరాల వరకు అప్‌డేట్ చేయకుంటే ఇప్పుడు చేయాలని పలు కథనాలు వస్తున్న సంగతి తెలిసిందే. మరి ఇలాంటి వారు కచ్చితంగా ఆధార్ కార్డును అప్‌డేట్ చేయాల్సిందేనా? దీనిపై యూఐడీఏఐ ఏం చెబుతోంది చూద్దాం.

ఆధార్ కార్డు.. భారత పౌరులందరికీ ఇది తప్పనిసరి. ఇది ఎంతో ముఖ్యమైన డాక్యుమెంటు అన్న సంగతి తెలిసిందే. ఆధార్ కార్డులో అన్ని వివరాలు సరిగా ఉండాలి. పేరు, పుట్టిన తేదీ, తండ్రి పేరు, అడ్రస్ ఇలా అన్నీ సరిగా ఉన్నప్పుడే ప్రయోజనాలు దక్కుతాయి. ఇప్పుడు దాదాపు అన్ని ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు కూడా ఆధార్‌తో ముడిపడి ఉంటున్నాయి. ఆ ఆధార్‌లో అడ్రస్ సరిగా లేనప్పుడు పాన్ కార్డు, ఆధార్ కార్డు, పాస్‌పోర్ట్, బ్యాంక్ స్టేట్‌మెంట్స్ వంటివి కూడా పొందలేరు. అయితే మరి ఆధార్ కార్డులో ఏదైనా డాక్యుమెంట్ అప్‌డేట్ చేసుకునేందుకు డిసెంబర్ 14 వరకు ఉచితం అన్న సంగతి తెలిసిందే. ఏమైనా మార్పులుంటే ఈ లోపే చేసుకోవడం ఉత్తమం అని చెబుతున్నారు. భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ కూడా ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకోవాలని భారత పౌరులకు సూచిస్తోంది. ఇంకా పదేళ్ల కిందట ఆధార్ కార్డు పొందిన వారు, అప్పటి నుంచి ఒక్కసారి కూడా అప్‌డేట్ చేయకుంటే చేసుకోవాలని సూచన చేస్తోంది. అయితే ఇది తప్పనిసరి మాత్రం ఏం కాదని స్పష్టం చేసింది. కానీ.. అప్‌డేట్ చేసుకుంటే మంచిదని ప్రోత్సహిస్తూ వస్తోంది.

ఆధార్ కార్డు తీసుకొని చాలా ఏళ్లయిందనుకుందాం. మీరు ఈ మధ్యలో ఊరు మారినా, ప్రాంతం మారినా, సిటీకి వెళ్లినా.. అడ్రస్ మారుతుంది. అప్పుడు ఆధార్ కార్డులో కూడా అడ్రస్ మార్చుకోవడం ఉత్తమం. అడ్రస్ సరిగా లేకుంటే పాన్ కార్డు, ఆధార్, పాస్‌పోర్ట్ సహా బ్యాంక్ స్టేట్‌మెంట్లు వంటివి కూడా పొందలేరు.

ఆన్‌లైన్‌లో ఆధార్ కార్డుకు సంబంధించి ఇంకా ఆధార్ కార్డుకు సంబంధించి ఏదైనా అనుమానం/సందేహాలు ఉంటే 1947 నంబర్‌కు కాల్ చేయొచ్చు. ఇది టోల్ ఫ్రీ నంబర్. దాదాపు అన్ని భాషల్లో కస్టమర్ సర్వీస్ ప్రతినిధులు అందుబాటులో ఉంటారు. ఆధార్ కార్డులో అడ్రస్ అప్‌డేట్ చేసుకునేందుకు గుర్తింపు, అడ్రస్ కోసం.. రేషన్ కార్డు, ఓటర్ ఐడీ కార్డు లేదా ఏదైనా ఐడెంటిటీ కార్డు ఉంటే సరిపోతుంది. కేవలం ఐడెంటిటీ కోసమైతే పాన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, 10 మెమో ఉండాలి. కేవలం అడ్రస్ అప్‌డేట్ కోసం ఎలక్ట్రిసిటీ/వాటర్/గ్యాస్ బిల్ (గత 3 నెలలవి), బ్యాంక్/పోస్టాఫీస్ పాస్‌బుక్, రెంట్/లీజ్/లైసెన్స్ అగ్రిమెంట్ ఏదైనా సరిపోతుంది. అయితే ఆన్‌లైన్ నుంచి అడ్రస్, డాక్యుమెంట్లు మాత్రమే అప్డేట్ చేసుకోవచ్చు. ఇతర సేవల కోసం ఆధార్ ఎన్‌రోల్‌మెంట్ కేంద్రాలకు వెళ్లాల్సి ఉంటుంది. మొబైల్ నంబర్ అప్‌డేషన్ కోసం ఏ డాక్యుమెంట్లు కూడా అవసరం లేదు.

# బంపర్ బొనాంజా.. డిపాజిట్ వడ్డీ రేట్లు భారీగా పెంచిన దిగ్గజ బ్యాంక్..

ప్రైవేట్ రంగానికి చెందిన దిగ్గజ బ్యాంకు అదిరిపోయే శుభవార్త ప్రకటించింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను భారీగా పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ నిర్ణయం ఇవాళ్టి నుంచే (డిసెంబర్ 11) అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. ఇటీవల రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వడ్డీ రేట్లను యథాతథంగా ఉంచుతున్నట్లు ప్రకటించిన నేపథ్యంలో.. ఈ బ్యాంకు శుభవార్త చెప్పడం విశేషం.

దిగ్గజ బ్యాంకు.. కోటక్ మహీంద్రా బ్యాంకు కీలక ప్రకటన చేసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లను పెంచేసింది. ఎంపిక చేసిన టెన్యూర్లపై ఇది వర్తిస్తుంది. రూ. 2 కోట్లకు లోబడిన బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్ల పెంపు ఉంటుందని బ్యాంక్ తన అధికారిక వెబ్‌సైట్‌లో వెల్లడించింది. 2023, డిసెంబర్ 11 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వస్తుందని స్పష్టం చేసింది. కోటక్ మహీంద్రా బ్యాంకు ఇప్పుడు జనరల్ సిటిజెన్లకు 2.75 శాతం నుంచి 7.25 శాతం వడ్డీ రేట్లు ఆఫర్ చేస్తోంది. 15-30 రోజుల టెన్యూర్‌పై జనరల్ సిటిజెన్స్‌కు 3 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం వడ్డీ లభిస్తుంది. 31-45 రోజుల డిపాజిట్లపై వరుసగా 3.25 శాతం, 3.75 శాతం వడ్డీ వస్తుంది. అన్ని టెన్యూర్లపైనా సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజల కంటే 50 బేసిస్ పాయింట్ల మేర అదనంగా వడ్డీ వస్తుంది. 181-269 రోజుల టెన్యూర్ పై సాధారణ ప్రజలకు 6 శాతం, సీనియర్ సిటిజెన్లకు 6.50 శాతం మేర వడ్డీ లభిస్తుంది. 365 రోజుల నుంచి 389 రోజుల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందుతుంది. ఇక 23 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.80 శాతం వడ్డీ వస్తుంది.మరోవైపు సీనియర్ సిటిజెన్లకు 3.25 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ వస్తోంది. బ్యాంక్ తాజాగా 3 సంవత్సరాల నుంచి 4 సంవత్సరాల వ్యవధి డిపాజిట్లపై 50 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను పెంచేసింది. దీంతో ఇది గతంలో 6.50 శాతంగా ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి చేరింది. ఇక నాలుగేళ్ల టెన్యూర్ నుంచి ఐదేళ్ల లోపు ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 75 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లను పెంచింది. దీంతో ఇది గతంలో 6.25 శాతంగా ఉండగా.. ఇప్పుడు 7 శాతానికి పెరిగింది. ఇప్పుడు ఏయే టెన్యూర్లపై వడ్డీ రేట్లు ఎలా ఉన్నాయనేది చూద్దాం. 7-14 రోజుల వ్యవధి డిపాజిట్లపై సాధారణ ప్రజలకు 2.75 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.25 శాతం వడ్డీ వస్తుంది. 15-30 రోజుల టెన్యూర్‌పై జనరల్ సిటిజెన్స్‌కు 3 శాతం, సీనియర్ సిటిజెన్లకు 3.50 శాతం వడ్డీ లభిస్తుంది. 31-45 రోజుల డిపాజిట్లపై వరుసగా 3.25 శాతం, 3.75 శాతం వడ్డీ వస్తుంది. అన్ని టెన్యూర్లపైనా సీనియర్ సిటిజెన్లకు సాధారణ ప్రజల కంటే 50 బేసిస్ పాయింట్ల మేర అదనంగా వడ్డీ వస్తుంది. 181-269 రోజుల టెన్యూర్ పై సాధారణ ప్రజలకు 6 శాతం, సీనియర్ సిటిజెన్లకు 6.50 శాతం మేర వడ్డీ లభిస్తుంది. 365 రోజుల నుంచి 389 రోజుల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందుతుంది. ఇక 23 నెలల డిపాజిట్‌పై సాధారణ ప్రజలకు 7.25 శాతం, సీనియర్ సిటిజెన్లకు అత్యధికంగా 7.80 శాతం వడ్డీ వస్తుంది.




రికరింగ్ డిపాజిట్ వడ్డీ రేట్లు..

కోటక్ మహీంద్రా బ్యాంక్ రికరింగ్ డిపాజిట్లపై 6 శాతం నుంచి 7.20 శాతం వరకు వడ్డీ ఆఫర్ చేస్తోంది. సీనియర్ సిటిజెన్లకు అయితే 6.50 శాతం నుంచి 7.70 శాతం వరకు ఇస్తోంది. ఇక ఇది 6 నెలల నుంచి 10 ఏళ్ల టెన్యూర్‌పై వర్తిస్తుంది. 15, 18, 21 వరుసగా సాధారణ ప్రజలకు అత్యధికంగా 7.20 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.70 శాతం వడ్డీ వస్తుంది.

# గుట్టలకొద్దీ నోట్ల కట్టలతో చిక్కిన ఎంపీ..

కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజ్యసభ్య సభ్యుడు ధీరజ్ ప్రసాద్ సాహు ఫ్యామిలీ నిర్వహించే ఒడిశాకు చెందిన బౌద్ధ డిస్టిలరీ కంపెనీలో ఐటీ అధికారులు గతవారం మెరుపు తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కంపెనీ కార్యాలయం ఆఫీసుల్లో కోట్లాది రూపాయల నగదు బయటపడింది. బీరుల్లోని బ్యాగుల్లో ఉన్న డబ్బును లెక్కించడానికి రోజుకు 50 మంది అధికారులు శ్రమిస్తున్నారు. ఇప్పటి వరకూ లెక్కించిన నగదును రూ.350 కోట్లగా ఐటీ అధికారులు వెల్లడించారు. కాంగ్రెస్ ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహు కుటుంబం నిర్వహిస్తున్న డిస్టిలరీ కంపెనీలో ఆదాయపు పన్ను అధికారులు గత గురువారం నిర్వహించిన సోదాల్లో నోట్ల కట్టలు గుట్టలు గుట్టలుగా బయటపడిన విషయం తెలిసిందే. గడచిన ఐదురోజులుగా 50 మంది బ్యాంకు అధికారులు 40 నగదు లెక్కింపు యంత్రాలతో ఆ నోట్ల కట్టలను లెక్కించారు. ఇప్పటివరకు రూ.353 కోట్ల లెక్క తేలిందని మీడియా కథనాలు వెల్లడించారు. అయితే, దేశంలో ఐటీ సోదాల్లో ఇంత పెద్ద మొత్తంలో నగదు పట్టుబడటం ఇదే మొదటిసారి కావడం గమనార్హం. కాగా, గతంలో నల్లధనంపై ఎంపీ ధీరజ్ ప్రసాద్ సాహు చేసిన ట్వీట్ ప్రస్తుతం వైరల్ అవుతోంది. గతేడాది ఆగస్టు 12న ధీరజ్ అవినీతికి వ్యతిరేకంగా ట్వీట్ చేస్తూ.. 'పెద్ద నోట్ల రద్దు తర్వాత కూడా దేశంలో నల్లధనం, అవినీతిని చూస్తుంటే నా హృదయం ద్రవించుకుపోతోంది.. అంత పెద్ద మొత్తంలో నల్లధనం ఒకరి దగ్గర ఎలా పోగుపడుతుందో నాకర్థం కావడం లేదు. ఈ దేశంలో అవినీతిని పారదోలేది కాంగ్రెస్ మాత్రమే' అని పేర్కొన్నారు. ఆ పోస్టను ప్రస్తుతం బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ రీట్వీట్ చేశారు. 'ధీరజ్ ప్రసాద్ సాహుకు మంచి హాస్య చతురత ఉంది' అని ఎద్దేవా చేశారు. ఒడిశాకు చెందిన బౌద్ధ డిస్టిలరీ కంపెనీ ఝూర?ండ్, బెంగాల్‌లోనూ వ్యాపారాలు నిర్వహిస్తోంది. ఐటీ దాడుల్లో వందల కోట్ల నగదు బయటపడటంతో కాంగ్రెస్‌పై బీజేపీ తీవ్ర విమర్శలు గుప్పిస్తోంది. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆధ్వర్యంలో పార్లమెంట్ వెలుపల బీజేపీ ఎంపీలు నిరసన చేపట్టారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వివరణ ఇవ్వాలంటూ ప్లకార్డులు ప్రదర్శించారు.

జేపీ నడ్డా మీడియాతో మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, అవినీతి ఒకే నాణానికి ఉన్న బొమ్మ, బొరుసు లాంటివి. ధీరజ్ సాహు కంపెనీల్లో దొరికిన ఈ నల్లధనం ఎవరిది..? దీనిపై సోనియా గాంధీ, రాహుల్ గాంధీ సమాధానం ఇవ్వాలి' అని నిలదీశారు. భారీ మొత్తంలో నగదు బయటపడటంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా విస్మయం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష ఇండియా కూటమిపై అమిత్ షా విమర్శలు గుప్పించారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఒక ఎంపీ ఇంటి నుంచి ఈ స్థాయిలో నగదు స్వాధీనం చేసుకోవడం ఇదే మొదటిసారని వ్యాఖ్యానించారు. అవినీతి అనేది కాంగ్రెస్ స్వభావం కాబట్టి ఆ పార్టీ నిశ్శబ్దంగా ఉందంటే సరేగానీ.. జేడీయూ, ఆర్జేడీ, డీఎంకే, ఎస్పీ ఎందుకు మౌనం వహిస్తున్నాయని ఆయన నిలదీశారు. కాగా, బయటపడిన నోట్ల కట్టల లెక్కింపు దాదాపుగా పూర్తికావొ చ్చిందని ఐటీ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ దూరంగా ఉంది.వ్యాపారాలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, నగదు, దాని మూలాన్ని ఎంపీ వివరించాలని కోరింది.





# ఎప్పటివరకు అంటే?

జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 రద్దును సమర్థిస్తూ కీలక తీర్పు వెలువరించిన సుప్రీంకోర్టు.. ఆ రాష్ట్ర ఎన్నికలకు సంబంధించి కీలక ఆదేశాలు జారీ చేసింది. జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించి.. ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ఎన్నికల సంఘానికి సూచించింది. ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించి దాఖలైన అన్ని పిటిషన్లపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు నేడు కీలక తీర్పు వెలువరించింది. కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని సుప్రీంకోర్టు సమర్థించడంతో జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించేందుకు మార్గం సుగమమైంది. దీంతో ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు ఉన్న అడ్డంకులు తొలిగిపోయాయి. ఈ క్రమంలోనే ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన అంశాలపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. తీర్పు సందర్భంగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించడం.. ఆ రాష్ట్రంలో ఎన్నికలు నిర్వహించడంపైనా కీలక వ్యాఖ్యలు చేసింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల గురించి కేంద్ర ఎన్నికల సంఘానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. వచ్చే ఏడాది సెప్టెంబర్ 30 నాటికి జమ్మూ కాశ్మీర్‌లో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు భారత ఎన్నికల సంఘం అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించింది. ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన కేసులో తీర్పును చదివిన సీజేఐ డీవై చంద్రచూడ్.. జమ్మూ కాశ్మీర్ రాష్ట్ర పునరుద్ధరణకు చర్యలు తీసుకోవడంతో పాటు అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. వీలైనంత త్వరగా జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర హోదా కల్పించాలని పేర్కొన్నారు. అయితే జమ్మూ కాశ్మీర్ ఎప్పుడైనా ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం పలుమార్లు స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలోనే తాజాగా సుప్రీంకోర్టు తీర్పు, ఎన్నికల నిర్వహణకు ఆదేశాలు జారీ చేయడంతో త్వరలోనే జమ్మూ కాశ్మీర్‌లో ఎన్నికలు జరిగి ప్రజా ప్రభుత్వం ఏర్పాటుకు మార్గం సులువు అయింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఏ లను రద్దు చేస్తున్నట్లు 2019 ఆగస్టు 5 వ తేదీన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. ఆ సమయంలోనే త్వరలోనే జమ్మూ కాశ్మీర్‌కు మళ్లీ రాష్ట్ర హోదాను కల్పిస్తామని వెల్లడించారు. అక్కడ ఎన్నికల నిర్వహించిన తర్వాత ప్రజా ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. అయితే ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకించిన ఆ రాష్ట్రంలోని పలు పార్టీలు.. సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ క్రమంలోనే తాజాగా సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పును వెలువరించింది.

# అసలు ఆర్టికల్ 370 ఏంటి.. దాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు.. ఎందుకు రద్దు చేశారు?

ఆర్టికల్ 370 రద్దుకు సంబంధించిన అంశంపై తాజాగా సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. అది రాజ్యాంగ బద్ధమే అని తేల్చి చెప్పింది. ఈ నేపథ్యంలోనే అసలు ఈ ఆర్టికల్ 370 అంటే ఏంటి. దాన్ని ఎందుకు ప్రవేశపెట్టారు. ఆ తర్వాత దాన్ని ఎందుకు తొలగించారు. ఆర్టికల్ 370 అమలులో ఉన్నపుడు జమ్మూ కాశ్మీర్ ప్రాంతానికి ప్రత్యేక ప్రతిపత్తి ఉండేది. ఆర్టికల్ 370 రద్దు చేయకముందు దేశంలోని మిగితా రాష్ట్రాల కంటే జమ్మూ కాశ్మీర్‌కు కొన్ని ప్రత్యేకతలు ఉండేవి. అయితే భారత్‌లో అంతర్భాగమైన జమ్మూ కాశ్మీర్ కూడా దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరిగానే ఉండాలనే క్రమంలో కేంద్ర ప్రభుత్వం 2019 లో ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. అయితే ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ సుప్రీంకోర్టులో అనేక పిటిషన్లు దాఖలయ్యాయి. వాటిని విచారణ జరిపిన కోర్టు.. తాజాగా ఆర్టికల్ 370 రద్దు రాజ్యాంగ బద్ధమేనని స్పష్టం చేస్తూ తీర్పు వెలువరించింది.

2019 ఆగస్టు 5న, భారత హోం మంత్రి అమిత్ షా జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35ఏ లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఇదే సమయంలో జమ్మూకాశ్మీర్ రాష్ట్రాన్ని కేంద్ర పాలిత ప్రాంతాలుగా రెండు ప్రాంతాలుగా విభజించారు. అయితే, జమ్మూకాశ్మీర్ కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370, 35ఏ లను రద్దు చేసిన తర్వాత ప్రజలు, రాజకీయ వర్గాల నుంచి భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతూనే ఉన్నాయి. ఈ రద్దును సమర్థించేవాళ్లు ఉన్నారూ.. వ్యతిరేకించే వాళ్లూ కూడా ఉన్నారు. ఇదే విషయం గురించి పలు రాజకీయ పార్టీలు, పలువురు ప్రజలు ఆర్టికల్ 370 రద్దును ఎత్తిచూపుతూ.. అనేక అంశాలు, ప్రశ్నలను లేవనెత్తుతూ న్యాయస్థానాలను ఆశ్రయించారు. అసలు ఈ ఆర్టికల్ 370 అంటే ఎమిటి? దానిని ఎందుకు తీసుకువచ్చారు? జమ్మూకాశ్మీర్, ఆర్టికల్ 370కి ఉన్న సంబంధమేంటి? రద్దు తర్వాత ఇంకా రచ్చ ఎందుకు కొనసాగుతోంది? అనే ఈ తరహా ప్రశ్నలు మీకు వచ్చే వుంటాయి.

ఆర్టికల్ 370 ని ఎప్పుడు ప్రవేశపెట్టారు

బ్రిటీష్ పాలన నుంచి 1947 లో భారత్ విముక్తి పొందిన తర్వాత దేశంలో చాలా చిన్న చిన్న రాజ్యాలు ఉండేవి. ఈ క్రమంలోనే వాటన్నింటినీ భారత యూనియన్‌లో కలిపేందుకు అప్పటి భారత ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలోనే జమ్మూ కాశ్మీర్‌ను కూడా భారత్ యూనియన్‌లో కలపడానికి ఆ సమయంలో జమ్మూ కాశ్మీర్‌ను పాలిస్తున్న రాజులు మహారాజా హరి సింగ్.. కొన్ని షరతులు విధించారు. ఇందులో భాగంగానే 3 అంశాలను ప్రధానంగా ప్రస్తావిస్తూ ఇన్‌స్ట్రుమెంట్ ఆఫ్ యాక్సెషన్‌పై సంతకం చేశారు. అందులో మొదటిది విదేశీ వ్యవహారాలు రెండోది రక్షణ.. మూడోది కమ్యూనికేషన్స్. ఈ క్రమంలోనే 1948 మార్చిలో జమ్మూ కాశ్మీర్‌లో మహారాజా హరి సింగ్ తాత్కాలిక ప్రభుత్వాన్ని నియమించారు. ఆ సమయంల షేక్ అబ్దుల్లా ప్రధానమంత్రిగా ఉన్నారు. ఆ తర్వాత జూలై 1949 లో షేక్ అబ్దుల్లా తోపాటు మరో ముగ్గురు భారత రాజ్యాంగ సభలో చేరి జమ్మూ కాశ్మీర్ ప్రత్యేక హోదాపై చర్చలు జరిపారు. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే విధంగా పలు అంశాలతో షేక్ అబ్దుల్లా రూపొందించిన ఆర్టికల్ 370 ని ఆమోదించారు. ఆర్టికల్ 370 ప్రకారం రక్షణ, విదేశీ వ్యవహారాలు, ఫైనాన్స్ అండ్ కమ్యూనికేషన్ల విషయంలో మినహా జమ్మూ కాశ్మీర్‌లో దేశంలో అమలయ్యే చట్టాలను వర్తింపజేయడానికి పార్లమెంటుకు తప్పనిసరిగా జమ్మూ కాశ్మీర్ ప్రభుత్వ ఆమోదం అవసరం అవుతుంది. అంటే భారత పార్లమెంటు ఆమోదించిన ఏ చట్టమైనా జమ్మూ కాశ్మీర్‌లో అమలు చేయాలన్నా స్థానిక ప్రభుత్వం నుంచి ఆమోదం అవసరం ఉంటుంది. వీటితోపాటు జమ్మూ కాశ్మీర్ ప్రజలకు కొన్ని రక్షణలు కల్పించారు. భారత రాజ్యాంగంతో పాటు జమ్మూ కాశ్మీర్‌కు మరో ప్రత్యేక రాజ్యాంగం కూడా ఉంటుంది. జమ్మూ కాశ్మీర్ పౌరుల పౌరసత్వం, ఆస్తి యాజమాన్యం, ప్రాథమిక హక్కుల చట్టం మిగిలిన భారత పౌరులతో పోల్చితే భిన్నంగా ఉంటుంది. ఈ ఆర్టికల్ 370 ప్రకారం ఇతర రాష్ట్రాలకు చెందినవారు జమ్మూ కాశ్మీర్‌లో ఆస్తిని కొనుగోలు చేయలేరు. ఇక జమ్మూ కాశ్మీర్‌లో ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించే అధికారం కూడా కేంద్రానికి ఉండదు.

ఆర్టికల్ 370తో వివాదాలు ఎందుకు?

భారత్ పాక్ విడిపోయిన తర్వాత కూడా జమ్మూ కాశ్మీర్‌ను సొంతం చేసుకోవాలని పాకిస్థాన్ అనేక ప్రయత్నాలు చేసినా అవి ఫలించలేదు. ఆర్టికల్ 370 అంగీకారం తర్వాత కొన్ని షరతులతో జమ్మూ కాశ్మీర్ భారత్‌లో విలీనం అయింది. ఆ తర్వాత నుంచి భారత్-పాక్‌ల మధ్య ఘర్షణ మరింత పెరిగింది. అయితే భారత్‌లో జమ్మూ కాశ్మీర్ అంతర్భాగం అయినా.. భారత చట్టాలు అక్కడ అమలు కాకపోవడంతో చాలా మంది దీన్ని వ్యతిరేకిస్తూ ఉన్నారు. దేశంలో ఉండే ప్రజలందరికీ ఒకే రకమైన హక్కులు, అధికారాలు ఉండాలనే వాదనలు తీవ్రంగా వినిపిస్తూనే ఉన్నాయి. ఈ క్రమంలోనే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370 సహా ఇతర చట్టాలను రద్దు చేయాలనే డిమాండ్ తెరపైకి వచ్చింది. జమ్మూ కాశ్మీర్ అభివృద్ధికి ఆర్టికల్ 370 అడ్డుగా ఉందని మరికొందరు వాదిస్తున్నారు.

ఆర్టికల్ 370 రద్దు.. దాని తర్వాతి పరిణామాలు ఏమిటి?

2018 సార్వత్రిక ఎన్నికలకు ముందు తాము మళ్లీ అధికారంలోకి వస్తే జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తామని నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ హామీ ఇచ్చింది. అధికారంలోకి వచ్చిన తర్వాత జమ్మూ కాశ్మీర్ ప్రజల అభివృద్ధికి అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని పేర్కొంటూ 2019 ఆగస్టు 5 వ తేదీన ఆర్టికల్ 370 ని రద్దు చేస్తున్నట్లు సంచలన ప్రకటన చేసింది. జమ్మూ కాశ్మీర్ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 370, ఆర్టికల్ 35 ఏలను రద్దు చేస్తున్నట్లు కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించారు. జమ్మూ కాశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తి కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన తర్వాత స్థానిక ప్రజలు, పార్టీల నుంచి మాత్రమే కాకుండా దేశంలోని అనేక ప్రాంతాలు, రాజకీయ నాయకులు, మేధావుల నుంచి తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఆర్టికల్ 370 ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని కొంతమంది స్వాగతించగా.. మరికొందరు తీవ్రంగా వ్యతిరేకించారు. దీంతో ఆర్టికల్ 370 రద్దును సవాలు చేస్తూ వివిధ అంశాలను ప్రస్తావిస్తూ ఎంతో మంది న్యాయస్థానాలను ఆశ్రయించారు. ఈ అన్ని పిటిషన్లను కలిపి సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది. ఆర్టికల్ 370 రద్దు అంశంపై సుప్రీంకోర్టులో మొత్తం 23 పిటిషన్లు దాఖలు కాగా.. వాటన్నింటినీ కలిపి సుప్రీంకోర్టు ఐదుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం సుదీర్ఘ విచారణ జరిపి తాజాగా తీర్పును వెలువరించింది.

# కంప్యూటర్ జాబ్ చేస్తున్నారా.. ఈ వర్కౌట్స్ చేయాల్సిందే..

నేటి కాలంలో చాలా మంది కంప్యూటర్స్ జాబ్స్ చేస్తున్నారు. అలాంటివారికి ఎక్కువగా వెన్నునొప్పి, మెడనొప్పి వస్తుంటాయి. దీని నుంచి రిలాక్స్ అవ్వాలంటే కొన్ని స్ట్రెచింగ్ వర్కౌట్స్ చేయాలి. అవేంటో చూద్దాం. చాలా మంది ఎక్కువసేపు కూర్చొని పని చేయడం వల్ల మెడ, వీపు నొప్పి వస్తుంది. అలా వచ్చినా కూడా కచ్చితంగా వర్క్ చేయాలి. అలాంటప్పుడు కొన్ని వర్కౌట్స్, స్ట్రెచెస్ చేయడం వల్ల సమస్య తగ్గుతుంది. రెగ్యులర్‌గా చేస్తే వారికి నొప్పులు తగ్గుతాయి. మరి అలాంటి స్ట్రెచెస్ ఏంటో తెలుసుకోండి.

క్వాడ్ స్ట్రెచ్.. ఎక్కువ సేపు కూర్చోవడం వల్ల వచ్చే సమస్యల్ని ఇది దూరం చేస్తుంది. ఎలా చేయాలంటే మీ పాదాలను ఒకేదగ్గర పెట్టి నిలబడాలి. మీ ఎడమ కాలుని వెనక్కి వంచి ఎడమ చేతితో పాదాన్ని పట్టుకోండి. చేతులతో కాలుని చాచండి. ఇలానే కాసేపు ఉండి తిరిగి వేరే వైపు కూడా ఇలానే చేయండి.







ఫార్వర్డ్ స్ట్రెచ్.. ఎక్కువసేపు కూర్చునే వారు ఈ స్ట్రెచింగ్ చేయొచ్చు. దీనికోసం చేతులని వెనుకభాగంలో ఉంచి శరీరాన్ని ముందుకు చాచండి. నెమ్మదిగా ముందుకు వంగండి. చేతులు కూడా పైకి పెట్టండి. ఇది మంచి స్ట్రెచింగ్ వర్కౌట్. ఇది బ్యాక్ ట్విస్ట్ నొప్పిని తగ్గించడమే కాకుండా నడుముని టోన్ చేసేందుకు కూడా సాయపడుతుంది. బ్యాక్ ట్విస్ట్‌లు నడుము కొవ్వుని తగ్గిస్తాయి.


ముందుగా నేలపై నిలబడాలి. చేతులని రిలాక్స్ మోడ్‌లో పెట్టండి. మీ అప్పర్ బాడీని ఓ వైపు నుండి మరో వైపుకి తీసుకురండి. వీలైనంత వరకూ ట్విస్ట్ చేయండి. మరోవైపు కూడా ఇలానే చేయండి. దీని వల్ల వెన్నునొప్పి తగ్గి పనిచేయడానికి శక్తిని అందిస్తాయి.


స్ట్రెచ్ క్యాట్ పోజ్.. ఇది మీరు హాయిగా కూర్చునే చేయొచ్చు. దీని వల్ల కండరాల ఒత్తిడి తగ్గుతుంది. వెన్నునొప్పి తగ్గుతుంది. ఇది చేయడానికి ముందుగా మీ కాళ్ళని వెనక్కి మడిచి కూర్చోవాలి. చేతులని నిటారుగా, మోకాళ్ళని వంచి నేలపై నిలబడండి. మీ బ్యాక్‌నికి పైకి లేపి తలని క్రిందికి వంచండి. చేతులని వీలైనంత వరకూ క్రిందకి చాచండి. దీని వల్ల చాలా రిలాక్స్‌గా ఉంటారు.

సైడ్ స్ట్రెచింగ్.. సైడ్ స్ట్రెచెస్ అనేది బెస్ట్ స్ట్రెచెస్. దీని వల్ల ఇన్‌స్టంట్ రిలీఫ్ ఉంటుంది. ఎక్కువసేపు కూర్చునే వారు దీనిని కచ్చితంగా చేయాలి. ఇది చేయడానికి ముందుగా నిలబడాలి. చేతులని పైకి లేపి కలిపి పట్టుకుండి. ఎడమవైపుకి వంగి, వీలైనంతత వరకూ సాగదీయండి. మళ్ళీ స్టార్టింగ్ పాయింట్‌కి వచ్చి కుడివైపుకి కూడా ఇలానే చేయండి.

ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే











# పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..?

పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తున్నారా..? పిల్లలు ఆడుకోవడానికి, ఫోన్‌లో వీడియోలో చూడటానికి, వీడియో గేమ్‌లు అడానికి చూపినంత ఇంట్రెస్ట్ చదువుకోవడానికి, హోంవర్క్ చేయడానికి చూపించరు. కొంతమంది పిల్లలు.. స్కూల్ నుంచి ఇంటికి రాగానే.. హోంవర్క్ పూర్తి చేసేస్తుంటారు. అయితే, కొందరు పిల్లలు మాత్రం హోంవర్క్ పూర్తి చేయడానికి ఇష్టపడరు. వీళ్లతో హోంవర్క్ చేయించడానికి.. తల్లిదండ్రులు నానా తంటాలు పడుతుంటారు. పిల్లల చదువులో హోంవర్క్ కీలకమైన అంశం. ఇది క్లాస్ రూమ్ అభ్యాసాన్ని బలోపేతం చేస్తుంది, అధ్యయన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తుంది, బాధ్యత, టైమ్ మేనేజ్‌మెంట్ అలవాటు అవుతుంది. మీ చిన్నారి హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. కొన్ని టిప్స్ మీ చాలా హెల్ప్ అవుతాయి. అవేంటో ఈ స్టోరీలో చూద్దాం.

చదువుకోవడానికి వాతావరణాన్ని సృష్టించండి.. మీ పిల్లలను చదువుకోవడానికి, హోంవర్క్ పూర్తి చేయడానికి.. అనువైన ప్రదేశాన్ని సృష్టించండి. మీ పిల్లలకు అవసరమైన పెన్నులు, బుక్స్, పేపర్స్, రిఫరెన్స్ మెటీరియల్స్ వంటి అవసరమైన వస్తువులను వారికి అందుబాటులో ఉంచండి. మంచి వాతావరణం వారి ఏకాగ్రత, ఉత్పాదకతను ప్రోత్సహిస్తుంది.

కొట్టొద్దు.. కొందరు పేరెంట్స్.. పిల్లలు హోంవర్క్ చేయడానికి మారం చేస్తుంటే.. తిడుతుంటారు, కొందరైతే ఏకంగా కొట్టేస్తారు కూడా. ఇలా చేస్తే.. మీ చిన్నారి మొడిగా తయారవుతుంది. పిల్లలను తిట్టి, కొట్టి హోం వర్క్ చేయించడం ఆపండి. వాళ్లతో ఫ్రెండ్లీగా మాట్లాడి హోంవర్క్ పూర్తి చేయండి.

రొటీన్ సెట్ చేయండి.. చాలామంది పిల్లలు హోం వర్క్ పేరు తీయగానే.. ఆడుకున్న తరవాత చేస్తాం, తిన్నాక చేస్తాం, ఉదయం నిద్ర లేచిన తరవాత చేస్తాం.. అంటూ రకరకాల సాకులు చెబుతుంటారు. హోంవర్క్‌ను పోస్ట్‌పోన్ చేయకుండా.. రోజూ ఒకే రొటీన్ ఫాలో అయ్యేలా టైమ్ షెడ్యూల్ సెట్ చేయండి. కొందరు స్కూల్ నుంచి రాగానే హోంవర్క్ చేయడానికి ఇష్టపడుతుంటారు, కొందరు ఆడుకున్న తర్వాత హోంవర్క్ చేయాలనుకుంటారు. మీ పిల్లలకు నచ్చిన సమయంలో హోంవర్క్ టైమ్ పెట్టండి. రోజూ ఇదే ఫాలో అయితే.. అలవాటుగా మారిపోతుంది.

తక్కువగా ఉన్నవి ముందు చేయించండి.. స్కూల్ నుంచి రాగానే వాళ్లకు స్నాక్స్ పెట్టండి. స్కూల్‌లో జరిగిన విషయాల గురించి వాళ్లతో మాట్లాడండి. చేయించాల్సిన హోం వర్క్ ఏముందో చూడండి. తక్కువగా ఉన్న పనిని ముందుగా పూర్తి చేయాలని చెప్పండి. కాస్త సమయం ఎక్కువ తీసుకునే పనులను మెల్లగా చేయించండి. హోం వర్క్ అంతా పూర్తి చేసిన తరవాత పిల్లలు ఆడుకోవటానికి సమయం ఉండదు అనే ఆలోచనలో ఉంటుంటారు. వాళ్లని ఇంట్లోనే ఉండాలనే రూల్స్ పెట్టకండి. ఆటలు ఆడుకునేందుకు బయటకు పంపించండి. ఆడితే.. శారీరకంగా, మానసికంగా రిలాక్స్ అవుతారు. మీరే చేసేయవద్దు.. పిల్లలు హోం వర్క్ చేయకుంటే స్కూల్లో టీచర్లు తమ పిల్లల్ని కొడతారని కొంతమంది వాళ్ల తల్లులే చేసేస్తుంటారు. ఇలా ఎంతమాత్రం చేయకూడదు. దీంతో పిల్లలు హోం వర్క్ చేసేందుకు ఆసక్తి చూపించరు. వాళ్లు మా అమ్మ చేసేస్తుందిలే అనే భావనలోకి వస్తారు. వాళ్లలో నేర్చుకునే శక్తి కూడా తగ్గుతుంది. వాళ్లకు సహాయం కావలిస్తే.. చేయాలి గానీ మీరే మొత్తం హోంవర్క్ చేయవద్దు. బట్టి వద్దు.. పిల్లలు బట్టి పట్టి చదవకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత తల్లిదండ్రులదే. అందువల్ల హోం వర్క్‌లో సైన్స్ ప్రాజెక్టులు చేయాల్సి వస్తే.. కాస్త ఎక్కువ శ్రద్ధ పెట్టి పిల్లలకు నేర్పించాలి. పిల్లలకు యాంత్రికంగా కాకుండా ఆ సబ్జెక్టు గురించి పూర్తి అవగాహన వచ్చే విధంగా వివరించి చెప్పండి.

# కిచెన్‌లోని పదార్థాలకి చీమలు, పురుగులు పట్టకుండా..

వంటగదిలో వస్తువులు, ఆహార పదార్థాలకి చీమలు పడుతుండడం కామన్. అలాంటి వాటికి కొన్ని టిప్స్ ఉన్నాయి. దీంతో సమస్య పరిష్కారమవుతుంది.

మన రోజువారీ జీవితంలో కొన్ని చిన్న చిన్న సమస్యలు చాలా ఇబ్బంది పడతాయి. అందులో వంట గదిలో ఫుడ్స్‌కి చీమలు, పురుగులు పడుతుంటాయి. అలాంటప్పుడు కొన్ని టిప్స్ ఫాలో అయితే సమస్య తగ్గుతుంది.

నవంబర్ 10 తో ముగియనున్న అమెజాన్ గ్రేట్ ఇండియన్ ఫెస్టివల్ సేల్ ఎ సేల్ ముగిసేలోపే షాపింగ్ చేసేయండి

బేకింగ్ సోడా.. బేకింగ్ సోడా కూడా కలపొచ్చు. అయితే, అవి కేవలం పప్పులు, బియ్యం వంటి గింజల్లోనే కలపాలి. ఆ తర్వాత వాటిని చక్కగా వాష్ చేయడం మరువొద్దు.

వెనిగర్.. వెనిగర్ కూడా కీటకాలని దూరం చేస్తుంది. అందుకోసం కాటన్ బాల్స్‌ని వెనిగర్‌లో ముంచి అక్కడక్కడ పెట్టండి. దీని వల్ల ఆ ఘాటు వాసనకి చీమలు, కీటకాలు రావు.

బిర్యానీ ఆకులు.. పప్పులు, బియ్యం, నట్స్, పల్సెస్ ఇలాంటి వాటికి చీమలు, పురుగులు పట్టకుండా అందులో బిర్యానీ ఆకులు వేయండి. వాటి ఘాటు వాసనకి చీమలు, పురుగులు పట్టవు. ఇక తేనె వంటి వాటికి కూడా చీమలు పడుతుంటాయి. అలాంటప్పుడు అందులో లవంగాలు వేయొచ్చు. దీని వల్ల దానికి చీమలు అంతగా పట్టవు. అదే విధంగా వాటి మూత చుట్టూ వాసెలిన్ రాయడం మంచిది. దీని వల్ల చీమలు పట్టవు.

బియ్యం, గోధుమ పిండి.. మన ఇళ్ళలో బియ్యం పిండి, గోధుమ పిండి కొనుక్కొచ్చి పెడతాం. వాటికి కూడా ఎక్కువగా పురుగులు పట్టే అవకాశం ఉంది. అలాంటి వాటికి కూడా పురుగు పట్టకుండా ఉండాలంటే మిరియాలు, దాల్చిన చెక్క అందులో వేయాలి.

దాల్చిన చెక్క.. పంచదార డబ్బాలో దాల్చిన చెక్క వేస్తే చీమలు, పురుగులు పట్టవు. దీనిని వాసన కారణంగా చీమలు పట్టవు. కాబట్టి, చక్కెర డబ్బాలో ఓ ముక్క దాల్చిన చెక్క వేసి పెట్టండి.

వీటితో పాటు.. ఎప్పటికప్పుడు సరుకుల్ని క్లీన్ చేస్తుండాలి. లేకపోతే పురుగులు, చీమలు పడుతుంటాయి. కాబట్టి, వీటిని ఎప్పటికప్పుడు క్లీన్ చేయడం మరువొద్దు.





# తిన్నా షుగర్ పెరగదు..!

దీపావళి కూడా రాబోతుంది. దీపావళి అంటేనే వెలుగుల పండుగ. అమావాస్య చీకట్లను చీల్చుతూ ఎటుచూసినా దీపాల సొబగులే.. అంబరాన్నంటే సంబరాలే. దీపావళి అంటే దీపాలే కాదు.. టేస్టీ.. టేస్టీ.. స్వీట్లు కూడా గుర్తొస్తాయి. పండుగ రోజు అందరూ స్వీట్స్ తింటూ ఎంజాయ్ చేస్తుంటే.. షుగర్ పేషెంట్స్ మాత్రం మిఠాయిలు, స్వీట్స్ తినకుండా నోరు కట్టేసుకుంటారు. చక్కెర పదార్థాలు తింటే.. బ్లడ్ షుగర్ లెవల్స్ పెరుగుతాయని భయపడుతుంటారు. మీరు డయాబెటిస్‌తో బాధపడుతుంటే.. రుచికరమైన స్వీట్స్ మీకోసమే. పండుగ రోజు స్వీట్స్ త్యాగం చేయనవసరం లేదు, అలాగే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంటాయి. అవేంటో, ఎలా తయారు చేయాలో ఈ స్టోరీలో చూద్దాం.

స్కిమ్డ్ మిల్క్ – 5 కప్పులు, బియ్యం – 60 గ్రాములు (వేడి నీటిలో 30 నిమిషాలు నానబెట్టండి), యాలకులు – 6

పిస్తా పొడి – 2 టేబుల్ స్పూన్లు, రోజ్ ఎసెన్స్ – 1/4 స్పూన్, బాదం పప్పులు – 10, ఇలా తయారు చేయండి..

బియ్యాన్ని వడకట్టి బ్లెండర్లో వేయండి. దీనిలో కొంచెం పాలు వేసి బ్లెండ్ చేయండి. మిగిలిన పాలను మరిగించండి. ఆ తర్వాత దానిలో రుబ్బిన బియ్యం వేసి మరిగించండి. దీన్ని గరిటతో తిప్పుతూ ఉండాలి. అడుగు అంటకుండా చూసుకోవాలి. మంటను సిమ్‌లో పెట్టి.. 20 – 25 నిమిషాల పాటు మరిగించండి. పిండి దగ్గరపడిన తర్వాత.. మంట ఆర్పి యాలకులు వేయండి. దీనిలో పిస్తా పొడి, రోజ్ ఎసెన్స్ వేసి మళ్లీ కదపండి. దీన్ని ఫ్రిజ్‌లో పెట్టి, ఆ తర్వాత బాదం పప్పు వేసుకుని ఎంజాయ్ చేయండి.

రాగీ ఓట్స్ లడ్డు..

రాగి పిండి – కప్పున్నర, ఓట్స్ – కప్పు, ఖర్జూరాలు – 20, పాలు – 1/4 కప్పు, నెయ్యి – టేబుల్ స్పూన్, యాలకుల పొడి – 1 టీస్పూన్, తెల్ల నువ్వులు – 1/4 కప్పు, కొబ్బరి పొడి – 1/4 కప్పు, తేనె– 1 టేబుల్ స్పూన్, ?ఇలా తయారు చేయండి.. ఓట్స్‌ను డ్రై రోస్ట్ చేసి మిక్సీలో గ్రైండ్ చేసుకోండి. 15 ఖర్జూరాల్లో గింజలు తీసి బ్లెండర్‌లో వేయండి, దీనిలో పాలు పోసి పేస్ట్‌లా చేసుకోండి. మిగిలిన ఖర్జూరాలను చిన్న ముక్కలుగా కోసుకోవాలి. తెల్ల నువ్వులను డ్రై రోస్ట్ చేసుకోవాలి. ఒక పాన్‌లో నెయ్యి వేసి, ఓట్స్ పిండిని తక్కువ మంటపై కొన్ని నిమిషాలు వేయించాలి. మరో పాన్ తీసుకుని నెయ్యి వేసి రాగి పిండిని పచ్చివాసన పోయే వరకు తక్కువ మంట మీద వేయించాలి. ఓట్స్ పిండిని రాగుల పిండితో కలపండి. తర్వాత ఖర్జూరం పేస్ట్ వేసి బాగా కలపాలి. యాలకుల పొడి వేసి బాగా కలపాలి. కొన్ని నిమిషాలు తక్కువ మంటపై ఉంచండి. ఆ తర్వాత మంట ఆర్పి, ఈ మిశ్రమాన్ని చల్లార్చండి. ఆపై తరిగిన ఖర్జూరాలను యాడ్ చేయండి. ఈ పిండిలో తేనె వేసి మిక్స్ చేయండి. ఆ తర్వాత లడ్డూల్లా చేసుకోండి. వాటిపై నువ్వుల గింజలు, కొబ్బరి పొడి కోట్ చేయండి.

గుమ్మడికాయ ఓట్స్ కేక్.. గుమ్మడి గింజలు – 1 కప్పు, గోధుమ పిండి – 1/2 కప్పు, సేమియా – 2 టేబుల్ స్పూన్లు, వేయించిన ఓట్స్ – 2 టేబుల్ స్పూన్లు, స్కిమ్డ్ మిల్క్ – 1 టేబుల్ స్పూన్, జాజికాయ పొడి –1/4 స్పూన్, ఉప్పు – చిటికెడు, బేకింగ్ పౌడర్ – 1/2 స్పూన్, సోడా బై–కార్బ్ – 2 చిటికెలు, వెన్న – 4 టీ స్పూన్లు, మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో గుమ్మడికాయ గింజలు, 2 టీస్పూన్ల నెయ్యి వేసి.. మైక్రోవేవ్‌లో 3 నిమిషాలు పాప్ చేయండి. దాన్ని బయటకు తీసి, దానిలో గోధుమ పిండి, సెమోలినా, ఓట్స్, స్కిమ్డ్ మిల్క్, జాజికాయ, ఉప్పు, సోడా, బేకింగ్ పౌడర్ వేసి బాగా కలపాలి. 10 నిమిషాలు మైక్రోవేవ్‌ను ప్రీహీట్ చేయండి. మైక్రోవేవ్ ప్రూఫ్ బౌల్‌లో కొద్దిగా నెయ్యి రాసి ఆ మిశ్రమాన్ని అందులో పోయాలి. పైనాపిల్ సోర్బెట్.. ఫ్రీజ్ చేసిన పైనాపిల్ – 1, ఫ్రీజ్ చేసిన మామిడి ముక్కలు – 1 కప్పు, నిమ్మరసం – 1 టేబుల్ స్పూన్, నీళ్లు – 1 కప్పు, ఇలా తయారు చేసుకోండి.. పైనాపిల్, మామిడి ముక్కలు, నిమ్మరసం వేసి బ్రెండర్‌లో వేయండి. దీన్ని క్రీమ్‌లా వచ్చే వరక్ బ్లెండ్ చేయండి, అవసరం అయితే కొన్ని నీళ్లు వేసి బ్లెండ్ చేయండి. దీన్ని కూల్‌కూల్‌గా ఎంజాయ్ చేయండి.





# స్కిన్ మెరుస్తుంది..







ముఖం మెరవాలని అందరికీ ఉంటుంది. అందుకోసం కెమికల్ ప్రోడక్ట్స్ కాకుండా నేచురల్ ప్రోడక్ట్స్‌ని వాడాలి. అలాంటి ప్రోడక్ట్స్ గురించి తెలుసుకోండి. శరీరంలో అతి పెద్ద అవయవం చర్మం. చర్మం ఆరోగ్యం ఉంటే మెరుస్తూ కనిపిస్తుంది. మీ స్కిన్ ఎప్పుడూ మెరుస్తూ అందంగా కనిపించాలంటే సరైన స్కిన్ కేర్ ముఖ్యం. దీనికి ఇంట్లో తయారు చేసే ప్యాక్ కూడా సరిపోతుంది. అలాంటి ఓ ప్యాక్ గురించి తెలుసుకుందాం. దీనికి కావాల్సిన పదార్థాలు, వాటితో బెనిఫిట్స్ గురించి తెలుసుకోండి.

పసుపులో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉన్నాయి. ఇది చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది. పసుపుని ఫేస్‌ప్యాక్ ప్రోడక్ట్స్‌లో కలిపి సహజమైన గ్లో వస్తుంది. ఇది మొటిమలు, సోరియాస్, గాయాలను కూడా నయం చేస్తుంది. ఏం చేయాలంటే.. శనగపిండి, పసుపు పొడిని బాగా మిక్స్ చేసి అందులో పెరుగు వేసి పేస్ట్‌లా చేసి ముఖం, మెడకి అప్లై చేయాలి. 5 నిమిషాల తర్వాత ముఖాన్ని సున్నితంగా మసాజ్ చేయండి. దీంతో మృతకణాలు తొలగిపోతాయి. తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయాలి. చల్లని నీటితో ముఖం కడగాలి. మగవారు అయితే పసుపు వాడకపోయినా పర్లేదు. పెరుగు ఓ అద్భుత ప్రోబయోటిక్ ఫుడ్. ఇది చర్మాన్ని కూడా అందంగా చేస్తుంది. దీన్ని వారానికి రెండు, మూడుసార్లు ఫేస్ ప్యాక్ వేయాలి. దీని వల్ల చర్మం మృదువుగా చేస్తుంది.ఇది సహజ మాయిశ్చరైజర్‌గా పనిచేసి మొటిమలని తొలగిస్తుంది. చర్మ చికాకుని తగ్గించి యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. 5 టీ స్పూన్ల పెరుగు తీసుకుని అందులో నిమ్మ, నారింజ రసం వేసి మిక్స్ చేయాలి. 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని క్లీన్ చేయాలి. ఇది చర్మ రంధ్రాలను బిగుతుగా ఉంచుతుంది.

దోసకాయ.. దోసకాయలో విటమిన్ సి, కె, మాంగనీస్, బీటా కెరోటిన్ వంటి ముఖ్య పోషకాలు ఉన్నాయి. అందుకే, ఫేషియల్ చేసినప్పుడు కళ్ళపై దోసకాయ ముక్కలు పెడతారు. దీని వల్ల కళ్ళు చల్లగా మారతాయి. చర్మాన్ని తాజాగా కనిపించేలా చేస్తుంది. యవ్వనంగా ఉంచుతుంది. ఇది చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. ఇది సన్ బర్న్, చర్మం ఎర్రగా మారడం, దద్దుర్లు, కంటి శుక్లం, కండ్ల కలక వంటి సమస్యల్ని దూరం చేస్తుంది. ఏం చేయాలంటే.. దోసకాయని ముక్కలు చేసి పేస్ట్ చేయాలి. దీన్ని ముఖానికి అప్లై చేసి 15 నిమిషాల తర్వాత చల్లని నీటితో కడగాలి. చర్మం పొడిబారిన తర్వాత మాయిశ్చరైజర్‌ని రాయాలి.

కొబ్బరినూనె.. కొబ్బరినూనెలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్, హీలింగ్ గుణాలు ఉన్నాయి. అయితే, అలర్జీ వంటి సమస్యలు ఉన్నవారు దీనిని వాడకూడదు. దీనిని ఎలా వాడాలంటే.. ముఖానికి మేకప్ ఉంటే ముందుగా క్లీన్ చేయండి.ఆ తర్వాత కొబ్బరినూనె రాయండి. ఇది మంచి మాయిశ్చరైజర్‌లా పనిచేస్తుంది. దీంతో ముఖాన్ని మసాజ్ చేయండి. క్లెన్సర్‌తో క్లీన్ చేసే ముందు ఇలా చేయండి.

అలోవేరా.. అలోవేరా చర్మాన్ని మృదువుగా, ఆరోగ్యంగా చేస్తుంది. అలోవెరా చర్మంలో కొత్త కణాలను పెంచుతుంది. రంధ్రాలు మూసుకుపోకుండా చర్మాన్ని హైడ్రేట్ చేస్తుంది. దీనిని రోజూ వాడడం వల్ల చర్మం ఆరోగ్యంగా మెరుస్తుంది. అందుకోసం కలబంద జెల్‌ని తీసుకుని పాలతో కలిపి ముఖం, మెడకి అప్లై చేసి 30 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో క్లీన్ చేయొచ్చు.

బెనిఫిట్స్.. ఫేస్‌ప్యాక్ వేసుకుంటే చర్మం హైడ్రేట్ అయి చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. పదార్థాలు చర్మంలోకి చొచ్చుకుపోవడాన్ని సులభతరం చేస్తాయి. ఫేస్‌ప్యాక్‌ని చర్మ రకాన్ని బట్టి వారానికి ఒకటి నుండి మూడుసార్లు వాడాలి. దీంతో పాటు క్లెన్సింగ్, టోనింగ్, మాయిశ్చరైజర్ వాడడం చర్మానికి అవసరం. ఇది చర్మ కణాలను హైడ్రేట్ చేస్తుంది. చర్మం %జూ౦% స్థాయిని రీబ్యాలెన్స్ చేస్తుంది. దీంతో చర్మం మృదువుగా మారుతుంది

# సెట్స్ మీదికి వెళ్లనున్న 'కిక్ 3'





మాస్ మహరాజా రవితేజ, సురేందర్ రెడ్డి కాంబి నేషన్ అనగానే తెలుగు సినీ అభిమానులకు ముందుగా గుర్తుకొచ్చేది 'కిక్' సినిమా. 2009లో విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సంచలన విజయం సాధించి, రవితేజ కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచింది. మాస్‌కు కామెడీని మేళవించిన కథనం, రవితేజ ఎనర్జీ, సురేందర్ రెడ్డి స్టైలిష్ టేకింగ్ కలిసి 'కిక్'ను బ్లాక్‌బస్టర్‌గా మార్చాయి. ఆ సినిమా సాధించిన విజయం కారణంగా 'కిక్' ఒక బ్రాండ్‌గా మారింది. అయితే ఆ విజయానికి కొనసాగింపుగా వచ్చిన 'కిక్ 2' మాత్రం అంచనాలను అందుకోలేకపోయింది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద పరాజయం పాలై, ఫ్రాంచైజ్‌కు మచ్చ తెచ్చింది. దీంతో 'కిక్' సిరీస్ ఇక కొనసాగుతుందా లేదా అన్న సందేహాలు అప్పట్లోనే మొదలయ్యాయి.

అలాంటి పరిస్థితుల్లో ఇప్పుడు మళ్లీ ' కిక్ 3 ' పేరుతో రవితేజ, సురేందర్ రెడ్డి కాంబినేషన్ రిపీట్ అవుతుందన్న వార్తలు అభిమానుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతున్నాయి. సోషల్ మీడియాలో ఈ ప్రాజెక్ట్ గురించి జోరుగా చర్చ సాగుతోంది. 'ఏజెంట్' సినిమా ఫ్లాప్ తర్వాత కొంత గ్యాప్ తీసుకున్న సురేందర్ రెడ్డి, ఈసారి చాలా జాగ్రత్తగా స్క్రిప్ట్ ఎంపిక చేసుకున్నారని టాక్. రవితేజకు ఒక పవర్‌ఫుల్ కథ వినిపించగా, ఆ కథ నచ్చడంతో ఆయన వెంటనే ఓకే చెప్పినట్లు సమాచారం. ముఖ్యంగా 'కిక్' బ్రాండ్‌కు తగ్గట్టుగా, ఫన్, మాస్ ఎలిమెంట్స్‌తో పాటు కొత్త ట్రీట్ ఇచ్చేలా ఈ స్క్రిప్ట్‌ను సిద్ధం చేశారని వినిపిస్తోంది.

అయితే ఈ ప్రాజెక్ట్ విషయంలో కొన్ని సవాళ్లు కూడా ఉన్నాయని ఇండస్ట్రీ వర్గాలు చెబుతున్నాయి. నిర్మాత మారడం ఒక అంశం కాగా, ప్రస్తుతం రవితేజ, సురేందర్ రెడ్డి ఇద్దరి మార్కెట్ కూడా గతంతో పోలిస్తే చాలావరకు తగ్గిందన్న అభిప్రాయం ఉంది. ఈ నేపథ్యంలో 'కిక్' ఫ్రాంచైజ్ క్రేజ్ ఈ సినిమాకు ఎంతవరకు కలిసి వస్తుందనేదే ఆసక్తికరంగా మారింది. అయినప్పటికీ, ఒకప్పుడు సంచలనం సృష్టించిన బ్రాండ్ కావడంతో, ప్రేక్షకుల్లో సహజంగానే ఆసక్తి నెలకొంది. ఈ సినిమాతో గట్టి కమ్ బ్యాక్ ఇవ్వాలనే లక్ష్యంతో సురేందర్ రెడ్డి బలమైన కథ, స్క్రీన్‌ప్లేతో ముందుకు వస్తున్నారని సమాచారం.

ప్రస్తుతం రవితేజ 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే సినిమాతో బిజీగా ఉన్నారు. ఆ సినిమా షూటింగ్ పూర్తయ్యాక 'కిక్ 3' సెట్స్‌పైకి వెళ్లే అవకాశం ఉందని టాక్. రవితేజ కెరీర్ విషయానికి వస్తే, ఒకప్పుడు వరుస హిట్స్‌తో మాస్ మహారాజా అనే ఇమేజ్‌ను బలంగా నిలబెట్టుకున్న ఆయన, ఇటీవలి కాలంలో వరుస ఫ్లాప్స్‌ను ఎదుర్కొన్నారు. అయినప్పటికీ తన ఎనర్జీ, డెడికేషన్‌తో సినిమాల సంఖ్యను తగ్గించకుండా ముందుకు సాగుతున్నారు. సరైన హిట్ పడితే మళ్లీ టాప్ ఫామ్‌లోకి రావచ్చన్న నమ్మకం అభిమానుల్లో ఉంది. మొత్తానికి, రవితేజ%–%సురేందర్ రెడ్డి కాంబినేషన్‌లో 'కిక్ 3' నిజంగా కార్యరూపం దాలిస్తే, అది ఇద్దరికీ కీలకమైన ప్రాజెక్ట్ అవుతుందని చెప్పాలి. అధికారిక ప్రకటన కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుండగా, ఈ మాస్ కాంబో మరోసారి ప్రేక్షకులను ఎంతవరకు అలరిస్తుందో చూడాలి.

# నాగవంశీని కెలుకుతోన్న బాలీవుడ్






తెలుగు సినిమా నిర్మాతలలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత సూర్యదేవర నాగ వంశీ తరుచూ వార్తల్లో నిలుస్తుంటారు. సినిమాలతోనే కాకుండా తనదైన కామెంట్స్‌తో ఆయన నిత్యం చర్చల్లో నిలుస్తుంటారు. పలు ఇంటర్వ్యూల్లో ఆయన చేసిన వ్యాఖ్యలు చాలాసార్లు వివాదాలకు కారణమయ్యాయి. గతంలో ఒక రౌండ్‌టేబుల్ చర్చలో 'పుష్ప 2' గురించి మాట్లాడుతూ "ఒక రోజులో రూ.80 కోట్లకుపైగా కలెక్షన్ కొట్టడంతో ఆరోజు ముంబై మొత్తం నిద్రపోయిందని నేను అనుకోను" అని వ్యాఖ్యానించారు. ఈ వ్యాఖ్య అప్పట్లో బాలీవుడ్ వర్గాల్లో తీవ్ర ఆగ్రహానికి దారితీసింది. నాగవంశీ తెలుగు సినిమా మార్కెట్‌ను హిందీ సినిమాలతో పోల్చుతూ చేసిన ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో పెద్ద దుమారమే రేపింది. నెటిజన్లు టాలీవుడ్ ప్రేక్షకులు ఆయన వ్యాఖ్యల్ని సమర్థించగా.. బాలీవుడ్ ఆడియన్స్ మాత్రం విరుచుకుపడ్డారు. అయితే కొద్దిరోజులకు అందరరూ సైలెంట్ కావడంతో ఆ వివాదం ముగిసినట్లే కనిపించింది.

ఇటీవల విడుదలైన బాలీవుడ్ మాస్ యాక్షన్ చిత్రం 'దురంధర్' (Durandhar) బాక్సాఫీస్ వద్ద మంచి కలెక్షన్లు సాధిస్తూ హిందీ చిత్ర పరిశ్రమలో ఉత్సాహం నింపుతోంది. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో సంజయ్‌దత్, అక్షయ్ ఖన్నా, ఆర్. మాధవన్, అర్జున్ రాంపాల్ కీలక పాత్రల్లో నటించారు. డిసెంబర్ 5న విడుదలైన ఈ సినిమా వరుసగా హౌస్‌ఫుల్ షోలు నమోదుచేసుకుంటూ బాలీవుడ్‌కు కొత్త ఊతాన్ని ఇస్తోంది. అయితే ఈ సక్సెస్ వేడుకల మధ్య, అనూహ్యంగా టాలీవుడ్ నిర్మాత నాగ వంశీ మళ్లీ విమర్శల కేంద్రంగా మారడం ఆసక్తికరంగా మారింది. ఒక ఎక్స్ యూజర్'దురంధర్' విజయాన్ని ప్రస్తావిస్తూ నాగ వంశీ పాత వ్యాఖ్యలను గుర్తు చేస్తూ, ఆయన ఫోటోతో "ఈ వ్యక్తి ఇప్పుడు ఎక్కడ?" అని ప్రశ్నించాడు. ఆ పోస్ట్‌పై బాలీవుడ్ స్టార్ దర్శకుడు సిద్ధార్థ్ ఆనంద్ తక్షణమే స్పందిస్తూ, "ఎక్కడో నిద్ర పట్టక బాధపడుతున్నాడు" అని రిప్లై ఇచ్చారు. ఈ రిప్లై క్షణాల్లో వైరల్ అయి బాలీవుడ్ టాలీవుడ్ మధ్య పాత గొడవను మళ్లీ వేడెక్కించింది. కొద్ది నిమిషాల్లోనే ఆనంద్ ఆ వ్యాఖ్యను డిలీట్ చేసినా అప్పటికే స్క్రీన్‌షాట్‌లు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. దీంతో సిద్ధార్థ్ ఆనంద్ ఎందుకు ఇలా స్పందించారు? అనే ప్రశ్న మళ్లీ చర్చనీయాంశంగా మారింది. ఈ రిప్లై ద్వారా నాగ వంశీ గత వ్యాఖ్యలపై బాలీవుడ్ వర్గాల్లో ఉన్న అసంతృప్తి ఇప్పటికీ తగ్గలేదనే విషయం బయటపడిందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 'పుష్ప 2' కలెక్షన్స్‌ను ముంబై మార్కెట్‌తో పోల్చిన వంశీ వ్యాఖ్య అప్పట్లో ఎంత పెద్ద వివాదం రేపగా 'దురంధర్' సక్సెస్‌ను ఆనంద్ అదే సందర్భంలో తిరిగి ఉపయోగించుకున్నట్టు కనిపిస్తోంది. ప్రస్తుతం నాగ వంశీ 'అనగనగా ఒక రాజు' చిత్ర ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నారు. నవదీప్ పోలిశెట్టి, మీనాక్షి చౌదరి జంటగా నటిస్తున్న ఈ సినిమా త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలా ఉండగా బాలీవుడ్ దర్శకుడు చేసిన తాజా ఎగతాళిపై నాగ వంశీ స్పందిస్తారా? లేక మౌనమే ఆయుధం అవుతుందా? అనేది ఇప్పుడు అందరిలో ఆసక్తిని రేకెత్తిస్తోంది.

# 'ది ప్యారడైజ్' రిలీజ్‌పై క్లారిటీ



నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేకమైన క్రేజ్‌ను కొనసాగిస్తున్నాడు. కమర్షియల్ సినిమాలకే పరిమితం కాకుండా, కథా ప్రాధాన్యం ఉన్న విభిన్నమైన పాత్రలను ఎంచుకుంటూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. 'ఈగ' వంటి ప్రయోగాత్మక సినిమా నుంచి 'జెర్సీ', 'శ్యామ్ సింగ రాయ్', 'దసరా' లాంటి బలమైన కథల వరకు నాని ప్రయాణం ప్రేక్షకుల్లో నమ్మకాన్ని పెంచింది. ప్రతి సినిమా విషయంలోనూ కొత్తదనం ఉండేలా చూసుకుంటూ, తన నటనతో కథను మోసుకెళ్లగల హీరోగా పేరు తెచ్చుకున్నాడు. అందుకే నాని సినిమా అనగానే కంటెంట్‌పై ఒక స్థాయి అంచనాలు సహజంగానే ఏర్పడుతున్నాయి. అలాంటి అంచనాల మధ్యనే ఇప్పుడు నాని నటిస్తున్న ' ది ప్యారడైజ్ ' సినిమా హాట్ టాపిక్‌గా మారింది.

దర్శకుడు శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'ది ప్యారడైజ్' నాని కెరీర్‌లోనే అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులలో ఒకటిగా భావిస్తున్నారు. 'దసరా'తో మాస్ ఆడియన్స్‌ను కూడా తనవైపు తిప్పుకున్నఈ కాంబినేషన్, ఈసారి మరింత భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా ఏకంగా 8 భాషల్లో విడుదల కావడం విశేషం. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళంతో పాటు బెంగాలీ, ఇంగ్లీష్, స్పానిష్ భాషల్లో కూడా ఈ చిత్రం విడుదల కానుంది. పాన్ ఇండియా స్థాయిలోనే కాదు, అంతర్జాతీయంగా కూడా ఈ సినిమాను తీసుకెళ్లాలన్నదే మేకర్స్ లక్ష్యంగా తెలుస్తోంది.

ముందుగా నిర్మాతలు ఈ సినిమాను 2026 మార్చి 26న విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. అయితే ఇటీవల షూటింగ్ ఆలస్యం అవుతోందని, పోస్ట్ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం పడుతుందని, అందుకే ఈ సినిమా అనుకున్న సమయానికి రాకపోవచ్చని, 2026 సమ్మర్‌కి వాయిదా పడుతుందంటూ సోషల్ మీడియాలో వార్తలు విస్తృతంగా ప్రచారం అయ్యాయి. దీంతో నాని అభిమానుల్లో కొంత అయోమయం నెలకొంది. కానీ తాజాగా ఈ రూమర్స్‌కు పూర్తిస్థాయి క్లారిటీ వచ్చింది. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం కీలక ప్రకటన చేసింది. 'ది ప్యారడైజ్' సినిమా అనుకున్న విధంగానే 2026 మార్చి 26న విడుదల అవుతుందని మేకర్స్ స్పష్టం చేశారు. షూటింగ్ షెడ్యూల్ చివరి దశకు చేరుకుంటోందని, రిలీజ్

# 'రాజు వెడ్స్ రాంబాయి'.. స్ట్రీమింగ్



'రాజు వెడ్స్ రాంబాయి '.. చిన్న సినిమా వచ్చి బాక్సాఫీస్ వద్ద ఘన విజయం సాధించింది. ఇందులో అఖిల్ రాజ్, తేజస్విని రావ్ హీరో హీరోయిన్లుగా నటించగా.. చైతు జొన్నలగడ్డ, అనిత చౌదరి తదితరులు కీలక పాత్రలు పోషించారు. నవంబర్ 21న థియేటర్లలో రిలీజైన ఈ చిత్రానికి విమర్శకుల ప్రశంసలు దక్కాయి. బాక్సాఫీస్ దగ్గర రూ.15 కోట్లకు పైగా కలెక్షన్స్ వచ్చా యి. మూడో వారంలోనూ సక్సెస్ ఫుల్ గా నడుస్తోన్న ఈ చిత్రం.. ఇప్పు డు ఓటీటీలో సందడి చేయ డానికి రెడీ అయింది.

'రాజు వెడ్స్ రాంబాయి' సినిమాని డిసెంబరు 18వ తేదీ నుంచి తెలుగు ఓటీటీ ఈటీవీ విన్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఈ విషయాన్ని మేకర్స్ అధికారికంగా ప్రకటిస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. "థియేటర్లలో మోతమోగించాం.. ఇప్పుడు మీ ఇంట్లో కూడా మోత మోగించటానికి డాల్బీ అట్మాస్ డాల్బీ విజన్ తో చేస్తున్నాం" అని పేర్కొన్నారు. అంతేకాదు ఓటీటీలో మరో సర్‌ప్రైజ్ ఇవ్వనున్నట్లు తెలిపారు.

'రాజు వెడ్స్ రాంబాయి' థియేట్రికల్ వెర్షన్ కాకుండా, ఈ మూవీ ఎక్స్‌టెండెడ్ కట్‌ను ఓటీటీలో స్ట్రీమింగ్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సినిమా 2 గంటల 15 నిమిషాల రన్‌టైమ్ తో థియేటర్‌లో విడుదల యింది. అయితే ఇప్పుడు ఎక్స్‌టెండెడ్ కట్‌లో మరికొన్ని సన్నివేశాలను జోడించి ఓటీటీలో రిలీజ్ చేయనున్నారు. ఇది తప్పకుండా ప్రేక్షకులను అలరిస్తుందని చిత్ర బృందం భావిస్తోంది.

# చిరంజీవిపై పెరుగుతోన్న ప్రెషర్!

'అఖండ 2'కు వస్తున్న భారీ స్పందనతో బాలకృష్ణ నటన మరోసారి చర్చనీయాంశంగా మారింది. తన వయసుకు తగ్గ పాత్రల్లో కనిపిస్తూ, కథాబలం ఉన్న సినిమాలతో బాలయ్య సెకండ్ ఇన్నింగ్స్‌లో వరుస విజయాలు అందుకుంటున్నారు. 'భగవంత్ కేసరి', 'అఖండ 2' చిత్రాల్లో ఆయన నటనకు విమర్శకుల ప్రశంసలు లభిస్తున్నాయి. ఇదే సమయంలో మెగాస్టార్ చిరంజీవి పాత్రల ఎంపికపై సోషల్ మీడియాలో విమర్శలు వినిపిస్తున్నాయి. యంగ్ హీరోల తరహా పాత్రలు కాకుండా, వయసుకు తగ్గ కథలు ఎంచుకుంటే చిరంజీవి కెరీర్ మరింత బలపడుతుందని సినీ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

టాలీవుడ్‌లో సీనియర్ హీరోల పాత్రల ఎంపికపై ఎప్పుడూ చర్చ జరుగుతూనే ఉంటుంది. సీనియర్ హీరోల తాజా విజయాల నేపథ్యంలో ఈ అంశం మరింత ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రస్తుతం థియేటర్లలో విజయవంతంగా ప్రదర్శితమవుతున్న ' అఖండ 2 ' సినిమాకు వస్తున్న రెస్పాన్స్ బాలకృష్ణ కెరీర్‌లో మరో కీలక ఘట్టంగా నిలుస్తోంది. తొలి రోజు నుంచే బాక్సాఫీస్ వద్ద బలమైన కలెక్షన్లతో దూసుకెళ్తున్న ఈ చిత్రంలో బాలయ్య నటనపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా తన వయసుకు తగ్గ పాత్రలో, ఆధ్యాత్మికత, పవర్, ఎమోషన్‌లను సమతుల్యంగా పండించిన తీరు ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'భగవంత్ కేసరి'లోనూ, ఇప్పుడు 'అఖండ 2'లోనూ దాదాపు 50 ఏళ్ల పాత్రల్లో కనిపిస్తూ, పాత్రల ఎంపికలో బాలకృష్ణ చూపిస్తున్న పరిపక్వతను విమర్శకులు కొనియాడుతున్నారు.

బాలయ్య సెకండ్ ఇన్నింగ్స్‌లో తీసుకున్న నిర్ణయాలే ఆయన్ని వరుస విజయాల బాట పట్టిస్తున్నాయని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. యంగ్ హీరోలా కనిపించాలనే ప్రయత్నం చేయకుండా, తన వయసు, అనుభవానికి తగ్గ పాత్రలను ఎంచుకోవడం ఆయనకు కలిసి వస్తోంది. కథాబలం ఉన్న సినిమాలు, పాత్రకు ప్రాధాన్యం ఉన్న కథనాలు ఆయన కెరీర్‌ను మరో దశకు తీసుకెళ్లాయని టాక్. 'అఖండ 2'లో అఘోర అవతారంలో బాలకృష్ణ చూపించిన నటన, డైలాగ్ డెలివరీ, స్క్రీన్ ప్రెజెన్స్ ఆయన అభిమానులకే కాదు, న్యూట్రల్ ఆడియన్స్‌ను కూడా మెప్పిస్తోంది

ఇదే సమయంలో, బాలకృష్ణతో పోల్చుతూ మెగాస్టార్ చిరంజీవి పై వస్తున్న కామెంట్లు కూడా సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి. చిరంజీవి ఇప్పటికీ యంగ్ హీరోయిన్లతో డ్యూయెట్‌లు, డ్యాన్స్‌లు చేస్తూ యంగ్ లుక్‌లో కనిపించడానికి ప్రయత్నించడం కొంతమందికి నచ్చడం లేదన్న అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దాదాపు 70 ఏళ్ల వయస్సులోనూ యాక్షన్ రొమాన్స్ ఫార్ములాకే కట్టుబడి ఉండటం వల్ల ఆయన సినిమాలు ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోతున్నాయని విమర్శకులు అంటున్నారు. ఒకప్పుడు ఇండస్ట్రీని ఏలిన చిరంజీవి సెకండ్ ఇన్నింగ్స్‌లో మాత్రం సరైన కథల ఎంపిక చేయలేకపోతున్నారనే అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో 'అఖండ 2' రిలీజైన తర్వాత "చిరంజీవి బాలకృష్ణను చూసి నేర్చుకోవాలి" అనే కామెంట్లు ఎక్కువయ్యాయి. బాలయ్య తన వయసును దాచే ప్రయత్నం చేయకుండా దానినే బలంగా మార్చుకుంటూ పాత్రలను ఎంచుకుంటే, చిరంజీవి మాత్రం ఇంకా యంగ్ ఇమేజ్‌లోనే కనిపించాలనుకోవడం ఆయన కెరీర్‌కు మైనస్ అవుతోందని సినీ మేధావులు అభిప్రాయపడుతున్నారు. డ్యాన్స్‌లు, ఫైట్లు కాకుండా, కొత్త తరహా కథలు, బలమైన పాత్రలు ఎంచుకుంటే చిరంజీవి సెకండ్ ఇన్నింగ్స్ మరింత ప్రభావవంతంగా ఉండొచ్చని సూచిస్తున్నారు. మొత్తానికి, 'అఖండ 2'కి వస్తున్న రెస్పాన్స్ బాలకృష్ణ తీసుకున్న నిర్ణయాలకు నిదర్శనంగా నిలుస్తోంది. ఇదే సమయంలో చిరంజీవి పాత్రల ఎంపికపై వినిపిస్తున్న విమర్శలు టాలీవుడ్‌లో సీనియర్ హీరోలపై ప్రేక్షకుల్లో మారుతున్న అభిప్రాయాల్ని వ్యక్తపరుస్తున్నాయి. ఇప్పటికైనా చిరంజీవి తన వయసుకు తగ్గ కథల వైపు మళ్లితే, మరోసారి ప్రేక్షకులు ఆదరించే అవకాశం ఉందన్నది సినీ విశ్లేషకుల అభిప్రాయం.





Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.